

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

సోమవారం 17 ఏప్రిల్ 2023

తునికాకు కూలీల బోనస్ చెల్లించాలి

• ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకుడు చిరంజీవి




నవతెలంగాణ -తాడ్వాయి

గిరిజన, గిరిజనేతర పేదలకు వేసవి పంటగా ఆర్థికంగా ఉపయోగపడు తున్న 'తునికాకు' బోనస్ వెంటనే చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకుడు దుగ్గి చిరంజీవి డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలో నీ వెంగ శాపూర్, ఊరట్టం, బయ్యక్కపేట, కాల్వపల్లి, గ్రామాలలో బోనస్ కరపత్రాలు పంపిణీ చేఇస గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుగ్గి చిరంజీవి మాట్లాడుతూ రెండు నెల క్రితం ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తునికాకు బోనస్ విషయంలో ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటర్ కలిసి వినతిపత్రం ఇచ్చారని, ప్రభుత్వం స్పందించి రూ.200 కోట్లు విడుదల చేసి రెండు నెలలు గడిచినా ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంతో కూలీల అకౌంట్‌లో డబ్బులు జమ కాలేదని ధ్వజమెత్తారు. ఆరుగాలం కష్టపడిన కూలీలకు ఫలితం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది అకౌంట్లు హెరాల్డ్ లో ఉన్నాయని, వారి డబ్బులు ఎలా జమ చేస్తారని ప్రశ్నించారు, అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల కూలీలకు ఇప్పటివరకు బోనస్ అందడం లేదని అన్నారు. వెంటనే ఫారెస్ట్ ఉన్నత అధికారులు స్పందించి తునికాకు కూలీలకు పెండింగ్ బోనస్ డబ్బులు అందించాలన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అల్లం అశోక్, పరిష గోవింద్, చెర్ప అఖిల్, మల్లక్క ప్రకాష్, వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు దాసరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు విస్మరించిన పాలకులు

• సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్




నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ య్యాయని, భూపాలపల్లి పట్టణ ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ ఇంటింటి కార్యక్రమం నిర్వహిస్తున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇంటింటికి సీపీఐ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీలో సంబంధిత గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొరిమి రాజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, దేశంలో నిరుద్యోగం విపరీ తంగా పెరిగిపోయిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేక చేసిన అప్పులు తీర్చలేక మనోవేదన చెందుతున్నారని అన్నారు. ఇంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు పెట్టుబడిదారులకు కారు చౌకగా కట్టబెడుతున్నారని అన్నారు. ఎల్ఐసి సింగరేణి రైల్వేలు బొగ్గు గనులు ఎయిర్ లైన్స్ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ లాంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శిం చారు. సింగరేణి ప్రాంతమైన భూపాలపల్లి పట్టణంలో అనేక సమస్యలు ఉన్నా యని, ఇప్పటివరకు సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేరలేదని అన్నారు. సుభాష్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్ల రాక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పారిశుద్ధ్య లోపంతో నగరం దుర్గంధం వెదజల్లుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పాలకులు మిషన్ భగీరథ పనులను వెంటనే పూర్తి చేసి 30 వార్డుల్లో రక్షిత మంచినీటి ప్రజలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, క్యాతారాజ్.సతీష్, కోరిమి.సుగుణ, శ్రీనివాస్, రాంచేందర్, తాళ్ల పోశం,నూకల, చంద్రమొగిలి,మాటేటి శ్రీను, బీమయ్య,ఏఐఎస్ఎఫ్ ఏ ఐ వై ఎఫ్ నాయకులు జోసఫ్, శ్రీకాంత్, ఆకునూరి. మమత, నాగ చందన, వేగులోపు మమత, అనురాధ పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం


నవతెలంగాణ-వాజేడు



వాజేడు మండలం చింతూరు గ్రామస్తురాలు అయిన పూజారి సమ్మక్క శనివారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న చింతూరు పంచాయతీ సర్పంచ్ తెల్లం బుల్లేశ్వరరావు సమ్మక్క పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆధైర్య పడొద్దని కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.3500 ఆర్థిక సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ దన్నూరి హరీష్, గ్రామస్తులు అంజిబాబు, రాము, సమ్మయ్య, రవీందర్, పూజారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విష ప్రయోగంతో ఆవు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు



గుర్రు తెలియని వ్యక్తులు విష ప్రయోగం చేయడంతో ఇందారపు మొగిలి అనే రైతుకు చెందిన రూ.40వేల విలువగల ఆవు మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన తాడిచెర్లలో ఆదివారం చోటుచేసుకుంది. ఆవు యజమాని పూర్తి కథనం ప్రకారం శనివారం అవును మేతకు వదిలిపెట్టినట్లుగా సాయంత్రం అయినా ఇంటికీ రాలేదని తెలిపాడు. ఆవు కోసం ఆదివారం వెతుకుతున్న క్రమంలో గ్రామ శివారు పొలాల్లో కొన ఊపిరితో కొట్టుకుంటూ నోట్లో నుంచి నురుగులు రావడం గమనించి చికిత్స చేయించిన ఫలితం దక్కలేదని బాధిత రైతు కన్నీరుమున్నీరైయ్యారు. ఆర్థికంగా రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి సిఎన్ఆర్ చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దుంద్ర గట్టక్క ఇటీవల అనారోగ్యంతో మరణించింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పిఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు బొంతల రాజు, నరేష్,ఐలయ్య,చిన్న మల్లు, మాజీ ఉప సర్పంచ్ కావటి కొమురయ్య, ఓదెలు, సమ్మయ్య పోషయ్య వెంకన్న, కిషోర్ పాల్గొన్నారు.

బూడిద లారీ ఢీకొని ఒకరికి గాయాలు


• ఔదార్యం చాటిన చిట్యాల సీఐ

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి శివారు మొరంచపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ఆదివారం బూడిద లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో చెల్పూర్ దుబ్బపల్లి గ్రామానికి చెందిన ఉడత బిక్షపతి (50) అనే సింగరేణి కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళుతున్న చిట్యాల సీఐ వేణు చందర్ గమనించి క్షతగాత్రున్ని వాహనంలో భూపాలపల్లి సింగరేణి ఏరియా హాస్పిటల్ కు తరలించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. కాగా ప్రమాదానికి కారణమైన బూడిద లారిని భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు

ఊరంతా కన్నీరు పెట్టుకుంది...

నవతెలంగాణ-గణపురం



బంధువులతో, స్నేహితులతో, రక్తసంబంధీకులతో క్షణం కూడా మాట్లా డుకునే తీరికలేని ఈ పోటీ ప్రపంచంలో బలగం సినిమాతో బంధుత్వాన్ని బలగంలా చాటి చెప్పిన ఈ సినిమాను చూసిన ఊరి ప్రజలు కన్నీరు పెట్టుకు న్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో లక్ష్మీ శ్రీనివాస థియేటర్‌లో మూడు షోలను ఉచితంగా ప్రజ లకు చూపించారు. ఊరు ప్రజలు వచ్చేందుకు డప్పు చాటింపు ద్వారా మైకుల ద్వారా ఉచితంగా సినిమా చూపిస్తున్నామని చెప్పడంతో ఊరంతా సినిమా చూసేందుకు బారులు తీరారు. దీంతో సినిమా చూసిన ప్రజలు కన్నీరు పెట్టుకున్నారు.

మానవత్వానికి ప్రతీక రంజాన్



నవతెలంగాణ - చెన్నారావుపేట

మానవత్వానికి ప్రతీక రంజాన్ పండగని ఎస్సై తోట మహేందర్ అన్నారు. రంజాన్ పర్వదిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ముస్లిం మసీదులో మత గురువు, మత పెద్ద ఎండి అయుం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహిం చారు. కులమతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

బీజేపీ నిరుద్యోగులంతా ఏకమై ఉద్యోగం కోసం చేసిన మార్చ్

• ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్సీ పోచంపల్లి



నవతెలంగాణ -హన్మకొండ

హనుమకొండలో బీజేపీ చేసింది నిరుద్యోగ మార్చ్ కాదని, అది బీజేపీలోని నిరుద్యోగులంతా ఉద్యోగాల కోసం చేసిన మార్చ్ అని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డితో కలిసి ఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో వారు మాట్లాడారు. శనివారం బిజెపి నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ లో ఒక్క నిరుద్యోగి అయిన పాల్గొన్నాడా అని ప్రశ్నించారు. 10వేల మంది నిరుద్యోగులతో మార్చ్ నిర్వహిస్తామని బీజేపీ నేతలు ప్రగల్భాలు పలికారని 10రోజుల నుంచి కాక తీయ యూనివర్సిటీతో పాటు కోచింగ్ సెంటర్లు, లైబ్రరీలు తిరిగారని నిరుద్యోగులను మార్చ్‌కు రావాలని బతిమిలాడారని ఎద్దేవా చేశారు. తీరా చూస్తే యువతి, యువకులు బీజేపీ పార్టీని చీదరిం చుకున్నారని, ఒక్కరంటే ఒక్కరు కూడా రాలేదని అన్నారు. బీజేపీ తప్పుడు ప్రచారాలు, అసత్యపు ఆరో పణలు, అబద్ధపు హామీలను రాష్ట్ర యువత నమ్మే పరిస్థితిలో లేదని అన్నారు. రాజకీయ లబ్ధికోసం శవాల మీద పేలాలు ఏరుకునే రకం బీజేపీ అని అన్నారు. మూడు గంటలకు ప్రోగ్రాం స్టార్ట్ అవుతుందని చెప్పి సాయంత్రం ఆరున్నర అయినా 500మంది కూడా రాకపోతే హరిత హోటల్‌లో ఉండి తొండి సంజయ్ ఆదేశిస్తే నయిమ్ నగర్ లోని హాస్టళ్లలో ఉండే విద్యార్థులను నిరుద్యోగ మార్చ్‌కు తరలించిన నీచులు బీజేపీ నాయకులని ఆరోపించారు. వరంగల్, హన్మకొండ, ఖాజీపేటలో నివసించే అడ్డా కూలీలను నిరుద్యోగ మార్చ్‌కు తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉద్యోగ నియమాకాలు చేయాలని నోటిఫికేషన్లు జారీ చేస్తుంటే పేపర్లు లీకేజీ చేస్తున్న కుట్రదారులు బీజేపీ నాయకులే అని అన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్లు మొదలుకుని పదవ తరగతి పరీక్ష పత్రం వరకు లీకేజీ చేసిన దరిద్రులు బీజేపీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ నాయకులు ఆలోచించాలని పద వులు రావాలంటే ప్రజల హృదయాలను గెలుచు కోవాలి అన్నారు. కుట్రలు, కుతంత్రాలు, నీచపు పను లు, పేపర్ లీకేజీలు, అబద్దాలు, అసత్యపు ఆరో పణలు చేస్తే పదవులు రావు, ప్రజలు ఆదరించరని అన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మోడీ మోసం చేశారని, ఇపుడు బండి 2లక్షల ఉద్యోగాలు అంటూ మోసం చేస్తున్నారని ఆఆన్నరు. ముందు ఢిల్లీ లో మోడీ ఇంటి ముందు మార్చ్ చేసి ఖాళీ ఉన్న కేంద్ర ఉద్యోగాల భర్తీ గురించి మాట్లాడాలని అన్నారు. ఛాన్స్ దొరికితే ప్రభుత్వ అస్తుల అన్నీ అమ్మేదామనుకుంటున్న మోడీ వారసులుగా మీకు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ గురించి మాట్లాడే హక్కు లేదని అన్నారు. దమ్ముంటే బిజెపి చర్చకు రావాలని ఈ ఎనిమిదేళ్లలో కేంద్రం ఎన్ని భర్తీ చేసింది రాష్ట్రం ఎన్ని భర్తీ చేసింది తేల్చుకుందాం అని సవాల్ విసిరారు.

బండికి ఇపుడు ఎంపీ పదవి ఉంది.. ఎన్నికల తర్వాత అది కూడా ఊడుతుందని రాజకీయ నిరుద్యోగిగా మారడం ఖాయం అని హితవు పలికారు. అపుడు మరిన్ని మార్చ్‌లు చేసుకోవచ్చని తెలిపారు. బండి కంటే బుద్ధి లేదని, ఈటెలకు ఏమైందన, మంత్రిగా ఉండి ఉద్యోగాల భర్తీ పై గొప్పగా మాట్లాడిన ఈటెల ఇపుడు ఒక్క ఉద్యోగం ఇవ్వలేదంటారా అన్నారు. ఈటెల కేసీఆర్ ఫ్యూజ్ పీకడం కాదని, ఈటెల కే బీజేపీలో ఫ్యూజ్ పీకేసే పరిస్థితి ఉందని అన్నారు. ముందు హుజురాబాద్ లో ఈటెల ఓటర్లు ఫ్యూజ్ పీకేస్తామంటున్నారని అన్నారు. ఆ విషయం చూసుకుంటే మంచిది అని హితువు పలికారు.

ఉద్యోగుల పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ విజయవంతం




నవతెలంగాణ-సుబేదారి

ఉద్యోగుల పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ విజయవంతం అయ్యిందని, ర్యాలీ కి ఉప్పెనలా ఉద్యోగులు పాత పెన్షన్ నినాదాలతో మారుమోగిం దని టీఎస్‌సీపీఎస్‌ఈయు హనుమకొండ ,వరంగల్ జిల్లాల అధ్యక్షులు కందుల జీవన్ కుమార్ యాదవ్, కొంపల్లి రవీందర్ రెడ్డి తెలిపారు. సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ హనుమకొండ , వరంగల్ జిల్లాల భాద్యుల ఆధ్వర్యంలో 3000 పైగా ఉద్యోగ, ఉపాధ్యాయులతో పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్‌ను ఆదివారం వరంగల్ ఎంజీఎం నుండి హన్మకొండ కలెక్టరేట్ వరకు నిర్వహించి విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వ యకర్త డాక్టర్ కె వెంకటస్వామి పాల్గొని మాట్లా డుతూ ఇప్పటివరకు టీఎస్‌సీపీఎస్‌ఈయు ద్వారా సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఫ్యామిలీ పెన్షన్ గ్రాటిట్యూటీ సాధించుకున్నామన్నారు. త్వరలోనే పాత పెన్షన్ సాధించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. టీజీవో అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్, ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ సిపిఎస్ రద్దయ్య వరకు టీఎస్ సీపీఎస్ ఈ యు కు పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. ఎస్టీయూ, డీటీఎఫ్, టీపీటీఎఫ్, జీటిఏ హన్మకొండ వరంగల్ జిల్లాల బాధ్యులు ఆట సదయ్య, వి రాంబాబు , శ్రీనివాస్ రెడ్డి తిరుపతి, పి.వీరాచారి పాల్గొని మాట్లాడుతూ పాత పెన్షన్ సాధన కోసం తమ సంఘాల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు కొండా శ్రీనివాస్, శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఐదు రాష్ట్రాలు ఓపిఎస్‌ను ఇచ్చాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశ పెట్టాలని కోరారు. మెడికల్ అండ్ హెల్త్, జిడబ్ల్యూఎంసి,ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, ఎన్‌సిసి, కుడా ఆఫీస్,ఎడ్యుకేషనల్, రెవెన్యూ, ట్రెజరరీ, అగ్రికల్చర్, కోపరేటివ్ సొసైటీ ,బ్లైండ్ అండ్ డమ్ అసోసియేషన్ వివిధ శాఖల నుండి 3000మందికి పైగా ఉద్యోగులు ర్యాలీని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల నుండి,వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘాల మద్దతుతో అధిక సంఖ్యలో ఉద్యోగ ,ఉ పాధ్యాయులు ,రాష్ట్ర బాధ్యులు షేక్ అఫ్జల్, డా అన్వర్, లింగమూర్తిగారు బుచ్చన్న, నర్సమ్మ , జ్యోతి, డాక్టర్ రఘుపతి,హరికుమార్, రాజేందర్, నాగరాజు, శివకోటి, డాక్టర్ అన్వర్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శిరీష్ డాక్టర్, కరుణాకర్ హేమలత ,ఉమాదేవి, సురేందర్ రెడ్డి,రవి, కుమారస్వామి, రాజు, ఆనంద్ కుమార్, రామకృష్ణ, అభి, రాజమౌళి వివిధ సంఘ బాద్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల భద్రత ప్రభుత్వాలదే బాధ్యత


నవతెలంగాణ - ములుగు



ఉద్యోగుల భద్రత ప్రభుత్వాలదే బాధ్యత అని వక్తలు అభిప్రాయపడ్డారు. ములుగు లో టిఎస్సిపి ఎస్ఈయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నవరం రవికాంత్ మంకిడి రవి ఆధ్వర్యంలో ఆదివారం పెన్షన్ కాన్స్టిట్యూషనల్ మార్చ్ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సిపిఎస్ రద్దు చేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు తప్పదని పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగుల హక్కు అని అన్నారు. వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ మడుగురి నాగేశ్వరరావు, టిడబ్ల్యూటియు రాష్ట్ర అధ్యక్షులు పోదెం కృష్ణ ప్రసాద్, పిఆర్టియు జిల్లా జనరల్ సెక్రెటరీ యాకుబ్‌రెడ్డి, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, డిటిఎఫ్ జిల్లా జనరల్ సెక్రెటరీ రేగ నరేంద్ర కుమార్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు మధుసూదన్, టిటియు జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, అర్యు పిపిఎస్ జనరల్ సెక్రెటరీ జెట్టి సుభాష్,నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు కిర్మాని, ఆదివాసి ఉద్యోగ సంఘ నాయకులు అన్నవరం వెంకటేశ్వర్లు,స్వప్న తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు కలాలి మొగిలి, బోడ కుమార్, వనజ, సిపిఎస్ ఉద్యోగ సంఘ నాయకులు వినాయక్ , నరేష్, బిక్షపతి,మహి పవన్, అనసూర్య, పిఆర్టియు ములుగు వెంకటాపూర్ మండల అధ్యక్షులు కంచు ప్రభాకర్ శ్రీరంగం ,ఏటిఏ జిల్లా కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ, టిపిటిఎఫ్ మండల కార్యదర్శి మంకిడి శ్రీనివాస్, అగ్రికల్చర్ సంఘం నాయకులు గోపాలరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

• ములుగు జెడ్పి వైస్‌చైర్మన్ బడే నాగజ్యోతి




నవతెలంగాణ- తాడ్వాయి

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బడి నాగజ్యోతి అన్నారు. ఆదివారం మండలంలోని బయ్యక్కపేట, వెంగలాపూర్ గ్రామా లలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్ల య్య పార్టీ శ్రేణులతో కలిసి వారి వారి గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వ హించారు. బయ్యక్కపేటలో క్రీడాకారులకు వాలీ బాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థా యిలో మరింత బలోపేతం చేసేదిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపె ట్టిన అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేలా కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలో వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు బీఆర్ ఎస్‌లో గుర్తింపు ఉంటుందని, రాబోయే రోజుల్లో పదవులు తప్పక వర్తిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు గడ్డం అరుణ, బయ్యక్కపేట సర్పంచ్ గుర్రం రమాసమ్మి రెడ్డి, జాగలి జిల్లా మహిళా అధ్యక్షురాలు పుర్రి స్వరూప, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, వసంతరావు, యూత్ నాయకులు కోట సురేష్ అల్లం రవి సురేష్, నాగమ్మ, ప్రవీణ్ రెడ్డి, కందుకూరి సమ్మయ్య టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రం పకీరవాడ నుండి ఏలేంట్ రోడ్ వరకు రైతులకు, ప్రజల అవసరాల కోసం సీసీ రోడకు నిధులు మంజూరు చేయాలని తసర్ కాలనీ నుండి ఎడపల్లి దేవాంగుల కాలనీవరకు సిసి రోడ్డు, అంబేద్కర్ షెడ్యూల్ సంక్షేమ సంఘం భవనం చుట్టూ కాంపౌండ్, అంబేద్కర్ పేరు మీదగ్రామీణ క్రీడాకారుల కోసం మినీ స్టేడియం మంజూరు చేయాలని దళిత బీసీ నాయకులు లింగాల రామయ్య, మెరుగు లక్ష్మణ్, మెరుగు శేఖర్ వెంకటేశ్వర్లు,రేవెల్లి రాజశేఖర్‌తోపాటు మరి కొంతమంది కోరారు. ఆదివారం ఆత్మీయ సమ్మేళనానికి వచ్చిన పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వేడుకున్నారు.

పర్యాటక సంస్థ చైర్మన్‌ను కలిసిన హనుమంతు

నవతెలంగాణ - శాయంపేట

హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన గెల్లు శ్రీనివాస్‌ను మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు రేణికుంట్ల హనుమంతు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

పాము కాటుతో మహిళ మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

పాము కాటుతో మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని దండేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన వివరాల మేరకు, దండేపల్లి గ్రామానికి చెందిన మాచర్ల స్వప్న(40) వరి కోతల నిమిత్తం పోలం పనులకు వెళ్లింది. సాయంత్రం నాలుగు గంటల సుమారు పాముకాటుతో గాయపడగా గమనించిన సమీప రైతులు ఆమెను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి మరణించింది. భర్త మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



జలగలంచ, గొత్తికోయగూడెంలో ఫీవర్ సర్వే

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని జలగలంచ, మొండాలతోగు గొత్తి కోయగూడాల్లో డిప్యూటీ కోరం క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బందితో కలిసి ఫీవర్ సర్వే నిర్వహించారు. గొత్తి కోయల రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ క్రాంతి కుమార్ మాట్లాడుతూ జాతీయ కేంద్ర కీటక గణిత వ్యాధుల నియంత్రణలో భాగంగా ఉచితంగా ఇంటింటికి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనుమానిత జ్వర పీడుతులను కూడా పరీక్షించా మన్నారు. మలేరియా అనేది అనాఫిలిస్ దోమ ద్వారా సంక్రమిస్తుందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓ సంజీవరావు, హెల్త్ సూపర్వైజర్ ఖలీల్, హెల్త్ అసిస్టెంట్లు చేల తిరుపతయ్య, జయరాం, ఈఎన్ఎం మంగ, ఆశ మీనా కుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు రైతులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - చెన్నారావుపేట

గత సంవత్సరం అకాల వర్షం పట్ల పంటలు నష్టపోయిన రైతులకు నేడు (సోమవారం) మండల కేంద్రంలోని చెన్నారావుపేట క్లస్టర్ లో ఉదయం 10 గంటలకు ఉప్పరపల్లి క్లస్టర్ లో 11 గంటలకు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా నష్టపరిహారం చెక్కులను అందజేస్తారని, పంటలు నష్టపోయిన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఒక ప్రకటనలో తెలిపారు.



నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు దోహదం

• సీఐ వేణుచందర్

నవతెలంగాణ-చిట్యాల

నేటి సమాజంలో నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషి స్తాయని సీఐ వేణు చందర్ అన్నారు. ఆదివారం చిట్యాల మండలం అందుకు తండా గ్రామంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్‌తో కలిసి సీఐ ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ సిద్దంకి భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ మండలంలోని మారుమూల గ్రామంలో రూ.2లక్షల50 వేలతో 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని గ్రామస్తులు పాలకవర్గాన్ని అభినందించారు. ఏదైనా నేరం జరిగినప్పుడు వాటి దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అవుతాయని దీంతో నేరస్థులను పట్టుకోవడం సులువవుతుందన్నారు. అందుకు తండా గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్య సుజాత, ఉపసర్పంచ్ హట్కర్ రజిత, జీపీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ అధికారులకు కృతజ్ఞతలు

నవతెలంగాణ - శాయంపేట



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్ కూడలి వరకు మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేసి త్రాగునీటి సౌకర్యం కల్పించినందుకు మిషన్ భగీరథ సీఈ, డీఈ చంద్రు నాయక్‌కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రంలో ఏడాది క్రితం రోడ్డు విస్తరణ పనులు చేపట్టగా రోడ్డు పనులలో మిషన్ భగీరథ పైప్లైన్ పగిలిపోయి తొలగించారు. అప్పటినుండి నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో కాలనీవాసులు మిషన్ భగీరథ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన సిఈ, డిఈ లు సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఈ నెల 15లోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో సంబంధిత కాంట్రా క్టర్ అల్లం రాజకొమురయ్య వేగవంతంగా పైప్ లైన్ వేసి తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. దీంతో కాలనీవాసులు త్రాగునీటి సమస్య తొలగించినందుకు మిషన్ భగీరథ అధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

వృద్ధులకు అన్నదాన కార్యక్రమం


నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



అంబేద్కర్ 132 వ జయంతి వారోత్సవాలను పురస్కరించుకుని నేషనల్ హ్యూమన్ రైట్స్ చైల్డ్ అండ్ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ నేషనల్ చైర్మన్ మహ్మద్ మోహినుద్దీన్ ఆదేశానుసారం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ ఆధ్వర్యంలో కేఎస్ఆర్ గార్డెన్ సమీపంలోని స్వయంకృషి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసగాని వేణుగౌడ్,ఎస్సి సెల్ అధ్యక్షుడు గనిపాక కుమార్, శ్రీనివాస్, సంతోష్, మేఘనాథ్, రాజ్ గోపాల్,వేణు,పరమేష్, కళ్యాణ్,ప్రవీణ్, శ్రీకర్, శ్యామ్, సుబ్రహ్మణ్యం, హనుమకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు అమరావతి, సభ్యులు జ్యోతి, రేణుక, భార్గవి, మమత, ఆశ్రమ నిర్వాహకురాలు శుభ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఐసీఏఐ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు


నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



వేసవికాలంలో నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఐసిఏఐ వరంగల్ చైర్మన్ రాయబారపు హరికృష్ణ బృందం హనుమకొండ చౌరస్తాలో ఆదివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. హనుమకొండ సీఐ శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. వేసవికాలంలో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజల కోసం చలివేంద్రం ఏర్పాటు చేసి మంచినీళ్లు, మజ్జిగ పంపిణీ చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం చైర్మన్ రాయబారపు హరికృష్ణ మాట్లాడుతూ ప్రతి వేసవి కాలంలో నగరంలోని ప్రధాన జంక్షన్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను రాబోయే రోజుల్లో విస్తత పరుస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి సీఏ సత్యనారాయణ గారు, కోశాధికారి రామకష్ణ , స్టూడెంట్స్‌అసోసియేషన్ చైర్మన్ సుజిత్, పాస్ట్ చైర్మన్, సీఏ ఓం ప్రకాష్ లోయ, సీఏ రాజేష్ బజాజ్, సీఏ నర్సింగం బొడ , సీఏ వెంకట్ పాల్గొన్నారు.

వడ్డెర సంఘం సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



21న వడ్డెర సంఘం సభను విజయవంతం చేయాలని సంఘం నేత అల్లపు యాదగిరి అన్నారు. ఆదివారం గోపాలపురం కోతులనడుమ గ్రామాలో సంబంధిత వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి యాదగిరి మాటాడారు. వడ్డెరల సమస్యలను పరిష్కరించే దిశగా ఈ సభ ఉంటుందని అన్నారు. ఈకార్యక్ర మంలో హనుమకొండ జిల్లా అద్యక్షులు బొంత ఐలయ్య, జిల్లా సభ్యులు పల్లపు లక్ష్మీనారాయణ, మంజుల నవీన్, పల్లపు కిషన్, గోపాలపురం, కోతులనాడుమ సభ్యులు గండికోట జంపయ్య, కంది మహేందర్, గండికోట బిక్షపతి, పల్లపు రమేష్, కొమ్మరాజుల మహేష్,సూర మొగిలి పాల్గొన్నారు.

చెత్తను తొలగించాలి : కాలనీవాసులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



వ్యర్థాలతో పేరుకుపోయిన చెత్తను తొలగించి తమ ఆరోగ్యాలను కాపాడాలని పస్రా చౌరస్తా చిరు వ్యాపారులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వారు విలేకర్లతో మాట్లాడారు. గత వర్షాకాలం మేడారం రహదారిలో నీరు నిలువ ఉంటుందన్న ఉద్దేశంతో జెసిబితో నేషనల్ హైవే సైడ్ డ్రైన్ పైకప్పును తొలగిం చారన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు దుర్గంధం భరిస్తూ వ్యాపారాలను మూసి వేయలేక ఆరోగ్యాలను కాపాడుకోలేక సతమతమవుతున్నామని తెలిపారు. పంచాయతీ అధికారులకు ఎన్నోసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయిందని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందిని ఆడిగినా కనికరించడం లేదని వాపోయారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో తిరిగేవారు కూడా ఈ దుర్గందాన్ని భరించలేకపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి చెత్తను తొలగించి పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ విషయమై పంచాయతీ అధికారులను వివరణ కోరగా కార్యదర్శి శరత్ బాబు వెంటనే స్పందించారు. సమస్య తన దృష్టికి రాలేదని వెంటనే చెత్తను తొలగించి దుర్గంధం రాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. పని పూర్తి అయ్యే వరకు దగ్గరుండి పర్యవేక్షిస్తానని తెలిపారు.



ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి : ఎస్టీయూ

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించి రాష్ట్ర ప్రభుత్వం తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సదానంద గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎస్టియు భవన్ లో ఎస్టియు ములుగు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొంతమంది సంఘ నాయకులను గుప్పిట్లో పెట్టుకుని లక్షల మంది ఉపాధ్యాయ ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న తరుణంలో మరో కొత్త సమస్య సృష్టించి సమస్య పరిష్కారాన్ని దారిమళ్లిస్తున్నదని తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలను రాకుండా చేసి నెలవారి వేతనాలు సక్రమంగా వస్తే సరిపోతుందనేలా ఉద్యోగ ఉపాధ్యాయులను మానసికంగా దిగజారుస్తున్నదన్నారు. వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులకు యాజమాన్యాల వారిగా ప్రమోషన్లను ఇవ్వాలని, ఆదర్శ పాఠశాలల్లో కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు బదిలీల షెడ్యూల్ ప్రకటించాలని కోరారు. లేదంటే అనేక దశలలో ఉద్యమాలు చేపడతామని అనానరు. గత ఆర్థిక సంవత్సరంలో పెండింగ్ లో ఉన్న వివిధ రకాల బిల్లులను మంజూరు చేయాలని కోరారు. గత పిఆర్సి లో ఉపాధ్యాయ, ఉద్యోగులకు జరిగిన నష్టాన్ని నివారించాలన్నారు. ఈ సంవత్సరం జూలై నుంచి రావలసిన నూతన వేతనాలకు కమిటీని నియమించాలన్నారు. ఇంటీరియర్ రిలీఫ్ (ఐఆర్) ప్రకటించి అమలు చేయాలన్నారు. గిరిజన శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోలం కష్ణయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బానోత్ విజయ్, ఉపాధ్యక్షులు లలిత, కసంసింగ్ జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు అజ్మీర దశరథ్, దాసరి రామ్మూర్తి, లకావత్ శ్రీనివాస్ నాయక్, లవనిక, సల్లూరి రమేష్, బత్తుల సతీష్, మంచర్ల టవి వీరభద్రం, వాంకుడోత్ రాంబాబు, సురేష్, అడప రాజేందర్, రామారావు సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.



భూకబ్జాలకు పాల్పడుతూ నిందలు వేస్తారా ?

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

భూకబ్జాలకు పాల్పడుతూ తమపై నిందలు వేస్తారా అని ఎస్సీ డిపార్టుమెంట్ జిల్లా చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్పోరేటర్లతో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాడిశెట్టి విద్యాసాగర్, వేముల శ్రీనివాస్, మాడిశెట్టి శివ శంకర్ , సోదా కిరణ్ కబ్జాలకు, వివిధ రకాల అన్యాయాలకు వేరే వారి మీద బురదజల్లడం తగదన్నారు. ఎంఎల్ఏగా గెలిపిస్తే అభివద్ధిని గాలికొదిలేస్తే నిలదీస్తే తమపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి పై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన భయపడబోమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, ఆల్ ఇండియా ఎస్సీ డిపార్మెంట్ కన్వీనర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, ఐఎన్టీయూసీ చైర్మన్ కూర వెంకట్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు పల్లకొండ సతీష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



ప్రవీణ్ కుమార్‌కు దళితరత్న అవార్డ్

నవతెలంగాణ-సుబేదారి

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో సౌరం ప్రవీణ్ కుమార్ దళితరత్న అవార్డ్ అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం,ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్, ఆల్ ఇండియా షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ జాతీయ అధ్యక్షుడు ఎస్ రాజు ఉస్తాద్, ప్రముఖ అంబేద్కరైట్ జేబీ రాజు ల చేతుల మీదుగా ఈ అవార్డ్ అందుకున్నారు.వరంగల్ జిల్లా సంగెం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ రెండున్నర దశాబ్దాలుగా వివిధ సామాజిక సేవాకార్యక్రమాలు చేపడుతున్నందుకు అవార్డు లభించింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ, ప్రవత్తి పరంగా కవిగా రచయితగా గాయకుడిగా రాణిస్తున్నాడు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తనకు అవార్డు రావడం బాధ్యత పెంచిందన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి : చల్లా

నవతెలంగాణ- కాటారం


కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో ఆదివారం ఊరు ప్రజలంతా ప్రతిష్టాత్మకంగా కొలుచుకునే లక్ష్మీ దేవర బోనాల పండుగ జాతరలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చల్ల దంపతులు మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ బొల్లు దేవేందర్

నవతెలంగాణ- తాడ్వాయి


గ్రామాలలో ప్రస్తుతం వ్యవసాయ పనుల్లేక, ఉపాధి పనులు చెప్పక కూలీలు ఇబ్బంది పడుతున్నారని, వారికి వెంటనే పనులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి బొల్లు దేవేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని, కేంద్రం విడుదల చేస్తున్న అరకొర నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు మళ్లిస్తోందని అన్నారు. దీంతో కూలీలు నష్టపోతున్నారని విమర్శించారు. మండలంలోని ఏజెన్సీ వాసులు వివిధ గ్రామాల ప్రజలు తునికాకు ఇంకా ప్రారంభం గాక ఆర్థిక వనరు లేక, అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తునికాకు ప్రారంభానికి ముందు మండల ప్రజలకు ఉపాధి పనులు కల్పించి ఆర్థికంగా సహకరించాలని కోరారు.



అనునిత్యం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు, హనుమకొండ

సోమవారం 17 ఏప్రిల్ 2023

ఎర్రబెల్లి ప్రభుత్వ ప్రాథమికు పాఠశాలకు కొత్తకళ

- కార్పొరేట్ పాఠశాలను తలపిస్తున్న వైనం
- విద్యార్థులకు అందుబాటులో సకల సదుపాయలు
- నేడు ప్రారంభించనున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్











నవతెలంగాణ-వేలేరు

మండలంలోని ఎర్రబెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు - మనబడి కార్యక్రమంలో మాడల్ పాఠశాలగా ఎంపిక కావడంతో 16 లక్షల 52 వేల 182 రూపాయల నిధులతో పనులు పూర్తి చేసుకుని కార్పొరేట్ పాఠశాలను తలపించేవిధంగా కొత్తకళతో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్ చేతుల మీదుగా నేడు ప్రారంభం కానుంది. తాగునీటి సౌకర్యానికి నిదులు రూ,262639, ఎలెక్ట్రిఫికేషన్‌కు రూ. 142558, పెయింటింగ్‌కు రూ. 413608, గ్రీన్ చాక్ బోర్డ్స్‌కు రూ. 81545, ఫర్నిచర్‌కు రూ.494264, మేజర్ అండ్ మైనర్ రిపైర్స్‌కు రూ. 257568 ఖర్చు చేసి సర్కారు పాఠశాలను సకల సదుపాయాలతో సర్వాంగ సుందరంగ తయారు చేసారు.

ప్రభుత్వ పాఠశాలల్లోచేర్పించేందుకు కృషి చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మన ఊరు - మనబడి కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఎర్రబెల్లి మాడల్ పాఠశాలగా ఎంపిక కావడంతో పనులు త్వరగా పూర్తి చేసాం. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఎంపిపిఎస్ ఎర్రబెల్లిలో సదుపా యాలు కల్పించాం. తల్లితండ్రులు తమ పిల్లలని ప్రయివేట్ పాఠశాలకు పంపించి ఆర్థిక భారాన్ని మోయకూడదు. అన్ని సదుపా యాలున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలు చేరేవిధంగా తల్లి తండ్రులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలి.



-ఎస్ఎంసీ చైర్మన్ వి స్వాతి

అందరు కృషి చేయాలి

పాఠశాలలో అన్ని వసతులతో పాటు సుశిక్షుతులైన, అర్హత, అనుభవమున్న ఉపాధ్యాయులతో ఇంగ్లిష్ మీడియం లో విద్యనందిస్తున్నాం. మన గ్రామంలోని ప్రతివిద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరేవిదంగా అందరు కృషి చేయాలి. హెచ్ ఎం గణపతి నాయక్, ఉపాధ్యాయబృందం కలిసి బడిబయట పిల్లలు లేకుండా, బడిఈడు పిల్లలు అందరు బడులలో ఉండేలా బాధ్యత వహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది.



-మొగిలిచెర్ల శ్రీనివాస్, సిఆర్పి

ఆపదలో వేప..!

- శిలీద్రం సోకి చనిపోతున్న చెట్లు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు



నవతెలంగాణ-మల్హర్ రావు

మానవాళికి ఎంతో ఉపయోగపడే వేప చెట్లు ఎక్కడికక్కడా ఎండిపోతున్నాయి.చిగర్లు,లేత కొమ్మలు, ఆకులు ఎర్రగా మారి రాలిపోతున్నాయి.పూత,కాత కుళ్ళిపోతూ కొద్దిరోజుల్లోనే చనిపోతున్నాయి. ఫలితంగా వేప పుల్ల, వేప పువ్వు,కాయల కోసం ఆందోళన మొదలైంది. రెండేళ్లుగా వేపచెట్లు ఎండిపోవడమో, కూలిపోవడమో జరుగుతుండగా కొద్దీ రోజులుగా తీవ్రంగా కనిపిస్తోంది. దీనికి కారణమైన తెగుళ్లను గుర్తించి వేపచెట్లను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సర్వరోగ నివారిణి మనిషికి ప్రాణవాయువు అందిస్తూ వేపచెట్టు మనుగడ ప్రమాదంలో పడింది. మండలంలో పెద్దపెద్ద వేపచెట్లను , పోమెప్సిస్ అజాడిరిక్టె, అనే శిలీద్రం సోకి డై బ్యాక్ వ్యాధితో చనిపోతున్నాయని కొందరు, ట్రి మస్కిటో బగ్ వల్లనే చనిపోతున్నాయని మరికొందరు శాత్రవేత్తలు చెబుతున్నారు. ఇప్పటికె ప్రభుత్వం చెట్లను సామాజిక బాధ్యతగా కాపాడుకోవాలని స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులకు, రైతులు, ప్రజలకు పిలుపునిచ్చింది. మండలంలో మాత్రం ఆయా పక్షాల నుంచి స్పందన కరువైంది. అటవీశాఖ అధికారులు మాత్రం ఉన్నతాధికారులకు నివేదిస్తాం అంటున్నారు.

నివారణ చర్యలు ఇలా...

సమస్యను గుర్తించిన వెంటనే చెట్టును మొత్తం కొట్టివేయకుండా సదరు కొమ్మను నరికి వేయడం ద్వారా మిగతా శాఖలకు వ్యాప్తి చెందకుండా కాపాడవచ్చని శాత్రసావేత్తలు అంటున్నారు.చెట్టుకు ఎక్కువ నీరు పోయడం, గోరింటాకు కలిపిన నీరు పోయడం ద్వారా వైరస్ ను తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు. కార్బెండిజిమ్ (బావిస్థాన్) మందును లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి చెట్టు మొదలు పూర్తిగా తడిసేలా పోయాలి. వేర్లు, కాండంపై ఉండే శీలింద్రాన్ని ఈ మందు అరికడుతుంది. అనంతరం ఏడూ రోజుల తరువాత దయోపనెట్ మిథైల్ రెండు గ్రాముల మందు లీటర్ నీటిలో కలిపి చెట్టు మొదలు పూర్తిగా తడిసేలా పోయాలి.

నియోజకవర్గ ప్రజల్లో చైతన్యం తెస్తా : పుట్ట మధు

నవతెలంగాణ-మహాదేవపూర్



నియోజకవర్గ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి అంటరానితనాన్ని రూపుమాపుతానని బిఆరెస్ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 40 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న ఒకే ఒక్క కుటుంబ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ లో అంబేద్కర్ ఆశయాలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు అంటూ మంథని ఎమ్మెల్యే మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. ఎప్పుడైనా మీరు దళితులకు అన్నం పెట్టారా అని ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహానికి ముట్టే అర్హత లేదని ప్రజలతో ఓట్లు వేసుకుని అంటరానితనం పాటిస్తే ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. సామాన్య కార్యకర్తలకు పదవులు కల్పించిన ఘనత తమదే అన్నారు. మహాదేవపూర్ మండలానికి మూడుసార్లు మార్కెట్ కమిటీ,కాళేశ్వరం దేవస్థాన చైర్మన్, పదవి ఇచ్చామని ఇదే కాకుండా డైరెక్టర్లుగా చాలా మందికి పదవులు కల్పించానని అన్నారు . ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మహాదేవపూర్ ఆసుపత్రిని అనేకసార్లు సందర్శించి వైద్యులను నియమించి ప్రజలకోసం అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లానని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఆసుపత్రిని సందర్శించిన దాఖలాలు లేవని అన్నారు. రాబోయే రోజుల్లో నాయకులు కార్యకర్తలు కష్టపడాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్, హనుమకొండ జెడ్పీ చైర్ పర్సన్ భూపాలపల్లి అధ్యక్షురాలుగండ్ర జ్యోతి, పార్టీ నాయకులు కరు నాగయ్యచ ఎంపీపీ బి రాణి బాయ్, కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పెండ్యాల మమతమనోహర్, సర్పంచి శ్రీపతి బాపు, నియోజకవర్గ మహిళాబీసీ మహిళా అధ్యక్షురాలు గీతాబాయి, మండల అధ్యక్షురాలు సప్న మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ బండం లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అలిమ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

అపన్న హస్తం కోసం ఎదురు చూపు..

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి బోర్లగూడం ఆరోగ్య ఉపకేంద్రంలో రెండవ ఏఎన్ఎంగా విదులు నిర్వహిస్తున్న చీడం ముత్తక్క తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. వైద్య ఖర్చులకోసం దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్నది. ముత్తక్క కు గతంలో ఒక కిడ్నీ పూర్తిగా చెడిపోగా ఇప్పుడు రెండవ కిడ్నీ కూడా పనిచేయక హన్మకొండలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కాగా ఆమే భర్త శ్రీరామ్ మహాదేవపూర్ మండలం సూరారం పోస్ట్ మాస్టర్‌గా పనిచేసి గత అయిదు సంవత్సరాలు గా పెరాలసిస్ తో బాదపడతూ మంచానికే పరిమితమైయ్యాడు. చాలీచాలని జీతంతో ముగ్గురు పిల్లలను చదివిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తుంది. నిరుపేద యస్టీ (కోయ) కులానికి చెందిన ఆమెను దాతలు ఆదుకోవాలని వేడుకుంటుంది. దాతలు 6300341383లో సంప్రదించాలని వేడుకుంటోంది.

నానాజి దేశముఖ్ సర్వోత్తమ్ పంచాయతీ రాజ్ స్టాటస్ వికాస్ పురస్కార్

అందుకోనున్న జెడ్పీ చైర్మన్

నవతెలంగాణ - ములుగు



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన జాతీయ స్థాయి నానాజి దేశముఖ్ సర్వోత్తమ్ పంచాయితి రాజ్ స్టాటస్ వికాస్ పురస్కార్ కు ములుగు జిల్లా పరిషత్ ఎంపికైంది. ఆ అవార్డుతో పాటు రూ.3 కోట్లు రాష్ట్ర పతి చేతుల మీదుగా అందించనున్నారు. ఈ అవా ర్డును అందుకునేందుకు ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ డిల్లీలోని విజ్ఞాన భవన్ కు చేరుకున్నారు. అదేవిధంగా ఈనెల 17 న రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకోనున్న ఈ అవార్డుకు సంబంధించి ఆదివారం రియాల్సల్ లో కూడా ఆయన పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు బీఆర్ఎస్ అండగా ఉంటుంది

- పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట

నవతెలంగాణ-మల్హర్‌రావు



అధైర్య పడవద్దు బీఆర్ఎస్ అన్నివిధాలా అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జి, పేద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మదుకర్ అన్నారు. తాడిచెర్ల పీఏసిఎస్ ఇంచార్జి చైర్మన్ మల్కా ప్రకాష్ రావు తో కలిసి ఆదివారం మండలంలోని నాచారం గ్రామానికి చెందిన కుమ్మరి రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ కాసాని రామయ్య,తాడిచెర్ల ఎంపిటిసి రావుల కల్పన మొగిలి, బీఆర్ఎస్ నాయకులు రాఘవ రెడ్డి, యాదగిరి రావు,శ్రీశైలం, సుధాకర్,రవి,సది,సమ్మయ్య,మహేందర్, వాజిద్, సమ్మక్క, సంపత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

నవతెలంగాణ - కాటారం

కాటారం మండలంలోని గారేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుమ్మరి ఎర్రయ్య కుటుంబ సభ్యులను పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పుట్ట మధుకర్ వెంట భూపాలపల్లి జిల్లా నాయకులు జక్కు రాకేష్, మండల అధ్యక్షులు తోట జనార్ధన్, భూపెల్లి రాజు, రత్న సౌజన్య రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి పాల్గొన్నారు.

మల్లారంలో బలగం చిత్రం సామాహిక ప్రదర్శన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఇటీవల పట్టణాల్లో కాకుండా పల్లెల్లో సైతం ప్రజాధారణ పొందుతూ అవశేషా జనాదరణ పొందుతున్న బలగం చిత్ర ప్రదర్శన ఇప్పటికే మండలంలో వల్లేంకుంట,అడ్వాలపల్లి గ్రామాల్లో ప్రదర్శన జరిగింది. ఆదివారం మల్లారం గ్రామంలో సామాహిక ప్రదర్శన సర్పంచ్ గొనె పద్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్రాన్ని వీక్షించేందుకు గ్రామం నలుమూలాల అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. చిత్రం చూస్తూ ప్రజలు ఉద్వేగానికి గురై కంటతడి పెట్టారు. సినిమాను సముహిహంగా ప్రజలు చూసేలా కృషి చేసిన సర్పంచ్ ను పలువురు అభినందించారు.

ఆత్మీయులకు పరామర్శ

నవతెలంగాణ -మహాముత్తారం

మండలంలోని పోలరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు అంబాల రాజబాబును మండల నాయకులుపరమర్శించారు. ఆదివారం మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి , పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు హర్షిని రాకేష్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అంబాల రాజబాబు చేతికి ఇటీవలే గాయం కాగా వారిని పరామర్శించారు. వారితో పాటు అనారోగ్యంతో ఉన్న వార్డ్ మెంబర్, పంగ మమత , వేల్పుల సమ్మయ్యను, కోళ్ల విజయ్ కొయ్యల సారక్క ను పరామర్శించారు. పార్టీ మండల శాఖ అధ్యక్షులు కల్వచర్ల రాజు, మాజీ జెడ్పిటిసి మందాల రాజిరెడ్డి, ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ మెండ వెంకటస్వామి, ఎంపీటీసీ శ్రీపతి సురేష్, మండల యూత్ అధ్యక్షులు జాటోత్ జైపాల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జాడి రాజబాబు, సోషల్ మీడియా ఇంచార్జి కోర్రల్ల శ్రీనివాస్, పోలరం గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మారుతి మద్యం దుకాణంలో చోరీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి గ్రామం పొలిమేరలో ఉన్న మారుతి మద్యం దుకాణంలో శనివారం రాత్రి చోరీ జరిగినట్లు పస్రా ఎస్సై సిహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. ఆదివారం పసర పోలీస్ స్టేషన్లో ఎస్సై కరుణాకర్ రావు కదనం ప్రకారం శనివారం రాత్రి మారుతి మద్యం దుకాణం పై భాగంలో కప్పు రేకులను తొలగించి చోరీకి పాల్పడినట్లు తెలిపారు. రెండు లక్షల 40 వేల రూపాయల పైచిలుకు మద్యం మరియు 5700 నగదు మొత్తం 2,45,834 చోరీకి గురైనట్లుగా తెలిపారు. దుకాణం సూపర్వైజర్ గోశాల కార్తీక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలిగా యామిని

నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా మొట్టే యామిని ని నియమించినట్లు హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ తెలిపారు. యామిని కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆమెకు ఈ అవకాశం ఇచ్చినట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మసాగర్ మండల మహిళా అధ్యక్షురాలుగా నియమించబడ్డ యామిని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టించి పని చేస్తానని అన్నారు. పదవి ఇప్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి , స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సింగపురం ఇందిరా, జిల్లా అధ్యక్షురాలు బంక సరళకు కృతజ్ఞతలు తెలియజేసారు.





చికెన్ కొనేటట్టు లేదు... తినేటట్టు లేదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

చికెన్ కొనేటట్టు లేదు తినేటట్టు లేదు అని పస్రా గ్రామస్తులు అంటున్నారు. ములుగులో చికెన్ ధర రూ.180 ఉండగా పక్క గ్రామమైన గోవిందరావుపేటలో రూ.200కు కిలో చికెన్ విక్రయిస్తున్నారు. పస్రాలో మాత్రం రూ.240 చికెన్ అమ్ముతున్నారు. చికెన్ కన్నా చేపలు మిన్న అన్నట్టుగా రూ.150 కేజీ చొప్పున చేపలను కొంటున్నారు. చేపలు పట్టే ప్రదేశానికి వెళ్లగలిగిన వాళ్లకు వంద రూపాయలకు కిలోకి కూడా చేపలు దొరుకుతున్నాయి. ప్రతి ఆదివారం అంగడి నడిచే మంగళవారం సుమారు రెండు నాలుగు క్వింటాళ్లకు పైగా చేపల విక్రయాలు నడుస్తున్నాయి. వాస్తవంగా మండలంలో అతిపెద్ద పాపులేషన్ ఉన్న గ్రామం పస్రా. ఉద్యోగులు వ్యవసాయ కూలీలు రైతులు అత్యధికంగా ఈ గ్రామంలో నివసిస్తూ ఉంటారు. అంతేకాక సుమారు 20 గ్రామాలకు పైగా సమీప గ్రామాల నుండి ప్రతినిత్యం అవసరాల నిమిత్తం కొనుగోలు నిమిత్తం పస్రా రావాల్సిందే. ఇలాంటి పరిస్థితుల్లో వ్యాపారాలు జోరుగా సాగుతాయి. దీనిలో చికెన్ వ్యాపారం ఒకటి ఇక్కడ ఏ రేటుకిచ్చిన పేపర్ రేటుకు విక్రయించకుండా ఇక్కడ సిండికేట్ గా విక్రయిస్తూ వినియోగదారుల జేబుకు చిల్లు పెడుతున్నారు. ఇప్పటికే చాలామంది పక్క గ్రామమైన గోవిందరావుపేటకు వెళ్లి తక్కువ ధరలో చికెన్ తీసుకొని వస్తున్నారు. కోళ్లను వేసే సంస్థ అందరికీ ఒకటే అయినప్పుడు ఒక ధర ఉండకుండా వేర్వేరు ధరలు ఎందుకు అమ్ముతున్నారని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత స్థానిక అధికారుల అండదండలతోనే చికెన్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా విక్రయిస్తున్నారని ప్రజలు తెలుపుతున్నారు. వ్యాపారులు రహదారుల మీదికి వచ్చి ట్రాఫిక్ ఇబ్బందులు కలిగే విధంగా విక్రయిస్తున్న అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. అధికార యంత్రాంగానికి మామూళ్లు ముడుతున్నందున చికెన్ పై స్పందించడం లేదని కొందరు బాహాటంగానే తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



అంబేద్కర్ భావజాల వ్యాప్తికి కృషి అభినందనీయం : ఎంపీపీ మేకల స్వప్న

నవతెలంగాణ ఎల్కతుర్తి

అంబేద్కర్ భావజాల వ్యాప్తి కోసం కృషి చేయడం అభినందనీయమని ఎంపీపీ మేకల స్వప్న అన్నారు. ఆదివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ఆవరణలో జర్నలిస్ట్ గూడెం శ్యామ్ ఆధ్వర్యంలో బొమ్మల కట్టయ్య, కర్రే నారాయణ జ్ఞాపకార్థం హనుమకొండ లోని శరత్ మ్యాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్, కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ , డాక్టర్ అప్సర స్మైల్ డెంటల్ క్లినిక్ సహకారంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వమించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ మేకల స్వప్న, సింగల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ తో కలిసి హాజరై మాట్లాడారు. సమ సమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఐదు సంవత్సరాలుగా అంబేద్కర్ జయంతి , వర్ధంతి కార్యక్రమాలలు, సామాజిక స్పృహకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న గూడెం శ్యామ్ అభినందనీయుడని అన్నారు. అంబేద్కర్ ఐడియాలజీని నేటి యువత కు తెలియపరచాలని జీవితకాలం కషి చేసిన బొమ్మల కట్టయ్య, కర్రే నారాయణ సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కడారి రాజు , ఎస్సై పరమేష్ , వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, బిఎస్ఐ రాష్ట్ర ఆర్గనైజర్ బొమ్మల అంబేద్కర్ , అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పారల సందీప్, బిఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కర్రె తులసి , సభ్యులు పాల రవికుమార్, కే.సురేందర్, అంబేద్కర్ వాది కర్రె నారాయణ కుమారుడు రాహుల్, కూతురు హిందూ, గోపాల్పూర్ ఎంపీటీసీ రాజేశ్వరరావు, చింతలపల్లి ఎంపీటీసీ బొంకూరి రజిత రవీందర్, వీర్నారాయణపూర్ సర్పంచ్ వసంత నాగేశ్వరరావు, అంబేద్కర్ వాది మర్రి రవికుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రమౌళి పాల్గొన్నారు.

లీకేజీల ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి : బీజేపీ

నవతెలంగాణ - ములుగు

నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటూ టీఎస్ పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీకి కారణమైన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో మండల అధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో భాస్కర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటయ్యాక కెసిఆర్ కుటుంబానికి నాలుగు ఉద్యోగాలు వచ్చాయని రాష్ట్రంలోని నిరుద్యోగులంతా ఎదురుచూపులకే పరిమితమయ్యారని అన్నారు. నాలుగు ఉద్యోగాలు ఊడగొడితే తప్ప నిరుద్యోగులకు న్యాయం జరగదన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయలు కాజేశారని బీఆర్ఎస్ పేరుతో కొత్త నాటకాలకు తెరతీసారని అన్నారు. రాష్ట్రంలో రానున్నది రామ రాజ్యమేనని, కాషాయ జెండా ఎగురవేస్తేనే ప్రతి ఒక్క నిరుపేదకు అభివృద్ధి ఫలాలు అందుతాయన్నారు. అవినీతికి పాల్పడుతున్న బీఆర్ఎస్ నాయకులకు రానున్న రోజుల్లో జైలు జీవితం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, బిజెపి జిల్లా కార్యదర్శి రవీంద్ర చారి, సీనియర్ నాయకులు కారు పోతుల యాదగిరి గౌడ్, దేవేందర్, జాటోత్ ధరమ్ సింగ్, తక్కల్లపల్లి సుమన్ రావు, గువ్వ సాంబయ్య, శ్రీధర్ రెడ్డి, సతీష్ ,రాసమల్ల కుమార్, అజ్మీరా రమేష్ తదితరులున్నారు.

కూలీ అవతారంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

నవతెలంగాణ - ములుగు



ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ రైతు కూలీ అవతారమెత్తారు. ఎప్పటిలాగే ఆదివారం సెలవు రోజున ములుగు మండలం మదనపల్లి గ్రామంలో మిరుప తోటలో కూలీ పనులకు తస్లీమా వెళ్ళారు. మాజీ మంత్రి పోరిక జగన్నాయక్ కుమారుడు ఉత్తమ్ కుమార్ - అర్పిత దంపతుల మిరుప తోటలో కూలీలతో కలిసి ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12:30 వరకు మిర్చి కోశారు.మహిళ కూలీలతో కలిసి అన్నం తిన్నారు, పని చేసినందుకు గాను 200 రూపాయలు కూలీ డబ్బులు తీసుకున్నారు. వాటికి మరింత కలిపి నిరుపేద మహిళ కూలీకి అందించారు.విశ్వమంతటి జీవరాశికి అన్నం పెట్టడం కోసం విరామం (అలుపు) ఎరుగని జీవితం రైతన్నదని తస్లీమా అన్నారు. రైతు జీవితం గడపడం గొప్పదని తస్లీమా అన్నారు. కూలీలతో మమేకమై పని చేసినందుకు తోట యజమానితో పాటు మహిళ కూలీలు ఆనందం వ్యక్తం చేశారు.

ఆదిత్య బార్ అండ్ రెస్టారెంట్ ప్రారంభం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



హనుమకొండ లోని కేవీర్ గార్డెన్ కింద నూతనంగా ఏర్పాటుచేసిన ఆదిత్య బార్ అండ్ రెస్టారెంట్‌ను, జులై వాడ జంక్షన్ లో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు అబ్బాడియాదవరెడ్డి,నాగపురి రమేష్ గౌడ్, సూదుల ధీరజ్ రెడ్డి సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆదిత్య బార్ అండ్ రెస్టారెంట్‌ను మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తాడిశెట్టి విద్యాసాగర్ వినియోగదారులకు నాణ్యమైన మద్యం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చింత సారయ్య, చింత సమ్మయ్య చింత సంతోష్, మల్లేష్, అనిల్, ప్రసాద్, కస్టమర్లు, కాలనీవాసులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులుతదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డికి వీడ్కోలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండల కేంద్రంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా మండల ప్రజలకు విశిష్ట సేవలు అందించి శనివారం బదిలీపై వెళ్లడంతో ఆయనను బచ్చన్నపేట కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ శాలువాతో సన్మానించారు. వీరి వెంట మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండి అజీమ్, మండల మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు చిన్న సుధాకర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండల కేంద్రానికి చెందిన ఉద్యమకారుడు జీడికల్ దేవస్థానం డైరెక్టర్ కారంపూరి శ్రీనివాస్ మరణించారు శ్రీనివాస్ పార్థివ దేహాన్నికి ఎమ్మెల్యే రాజయ్య ఆదివారం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా దిశ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సంపత్, మల్లేశం, యాదగిరి, రాజు ,మహేష్, ప్రజా ప్రతినిదులు, ముఖ్య నాయకులు, గ్రామస్తులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో వీవోఏలు

పలు డిమాండ్‌లు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం - నేటి నుండి సమ్మెకు పిలుపు

నవతెలంగాణ-గూడూరు

గ్రామాలలోని క్షేత్రస్థాయిలో మహిళా సంఘాల నిర్వహణ అభివృద్ధి కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న వివోఏలు సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. పరిష్కరించవలసిన ప్రభుత్వం పట్టీ పట్టనట్లు వివరించడంతో వివోఏలు నేటి నుండి నిర్వధిక సమ్మెకు వెళ్లనున్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 681 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి ఒక్కొక గ్రామానికి సంఘానికి ఒక వివోఏ ఉంటారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామ సంఘాలలోనీ సుమారుగా లక్ష ఇరవై వేల మందికి మహిళలకు క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్నారు. గత 20 సంవత్సరాల పైబడిగా అతి తక్కువ వేతనంతో వివోఏలు విధులు నిర్వహిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళ సంఘాలకు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీస్తే వెళ్లే అమలు జరిగేలా భూమిక పోషిస్తున్నారు. కానీ వీరికి గుర్తింపు లేదు. అతి తక్కువ వేతనంతో ఎట్టి చాకిరి చేస్తూ కాలం గడుపుతున్నారు పలుమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని వీఎవోలు ఆరోపిస్తున్నారు. ప్రతి గ్రామ సంఘంలోని ఒక్కొక్క గ్రూప్ సభ్యుల్లకి లావాదేవీలు నడిపించే బాధ్యత గ్రూప్‌కు సంబంధించిన సభ్యులందరికీ లోన్లు వచ్చేలా, తిరిగి కట్టించే విధంగా పూర్తి బాధ్యత వహిస్తారు. అంతేకా



కుండా అదనంగా ప్రతి సర్వే కూడా వీరు భాగ స్వాములు అవుతున్నారు. పనికి తగ్గ వేతనం లేకపోవడం వల్ల చాలీచాలని వేతనంతో కుటుంబ ఆర్థికవత్తుల గురవుతున్నారు ఈ నేపథ్యంలో ఇటీవల మహబూబాద్ జిల్లాలో సిఐటియు ఆధ్వర్యంలో వివో ఏలకు అండగా నిలిచింది. వినూతన కార్యక్రమాలు చేపడుతూ వానిని వినిపిస్తుంది. ఇటీవల గూడూరు మండలంలో మహబూబాబాద్ జిల్లా సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ఆధ్వర్యంలో విఏఓ లతో కలసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ,సమ్మె నోటి సందేశాలు ఈనెల 17 నుంచి నిర్వర్తిక సమ్మె పిలుపునిచ్చింది రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 18 వేల మంది సమ్మెలో పాల్గొన్న వారు విధులను బహిష్కరించి ఆయా డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మెలో పాల్గొననున్నారు.

ప్రధాన డిమాండ్లు ఇవే

వివోఏలనుసెర్ప్ఉద్యోగులుగా గుర్తించాలి,ఉద్యోగ భద్రత కల్పించాలి,కనీస వేతనం 26,000 ఇవ్వాలి,సెల్ఫ్ నుండి ఐడెంటి కార్డులు యూనిఫార్మ్ అందజేయాలి,ప్రతి వివోకి సాధారణ భీమా కల్పించాలి,పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం ఇవ్వాలి, ఉద్యోగ బాధ్యతలో ఉండగా మరణించినట్లయితే వివోఏ కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సాయం అందజేయాలి. ఎస్‌హెచ్‌జిలకు రావలసిన బ్యాంక్ శ్రీనిధి విఎల్ఆర్ పూర్తిగా అందజేయాలి.అభయాస్తం నగదు ప్రతి సభ్యురాలకు తిరిగి ఇవ్వాలి. సంఘంలోని ఉన్న ప్రతి సభ్యురాలు కుటుంబానికి హమ్ ఆద్మీ యోజన జనశ్రీ భీమ యోజన సౌకర్యం కల్పించాలి, సంఘంలో ఉన్న ప్రతి సభ్యురాలికి ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పించాలి, వివో ఎలా గౌరవ వేతనం నేరుగా వారి సొంత అకౌంట్లోనే చేయాలి.

సమస్యలు పరిష్కారమయ్యే వరకు అండగా ఉంటాం : సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తూ వివో ఏల కు అండగా ఉంటాం ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించే అంతవరకు ఉద్యమాన్ని ఉద్రిక్తత చేస్తాం.మహిళా సంఘాల అభివృద్ధి లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న వివోఏల పట్ల ప్రభు త్వం నిర్లక్ష్య ధోరణి వీడి వెంటనే పరిష్కరించాలి ప్రభుత్వం ముందు ఉంచిన పలు డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారి అభి వృద్ధికి తోడ్పడాలి. పని ఒత్తిడి తగ్గించాలి. విధులకు సమ యపాలన కేటాయించాలి అర్హులైన వీవోఏలను సీఎలుగా నియమించాలి నేటి నుండి చేపట్టబోతున్న సమ్మెలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించాలి : వివో ఏల మండల అధ్యక్షురాలు దారం శ్రీలత ,గూడూరు



అంత కొన్ని సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో విధులు నిర్వహిస్తున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి పలుమార్లు డిమాండ్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోయింది. ఉద్యోగ భద్రత కల్పించాలని, పనికి తగ్గ వేతనం అందజేయాలి.

మా బాధ్యతను ప్రభుత్వం గుర్తించాలి : వివోఏల మండల కోశాధికారి మల్లెబోయిన శ్రీలత అప్పరాజు పల్లి



గ్రామాలలో గ్రామైక్య సంఘాల అభివృద్ధిలో మా బాధ్యతను ప్రభుత్వం తక్షణమే గుర్తించాలి. పని ఒత్తిడి తగ్గించి పనికి తగ్గ వేతనం అందజేయాలి ప్రభుత్వం శ్రమను గుర్తించి వేతనం పెంచాలి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తింపు ఇవ్వాలి.

జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్‌లో లుకలుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్‌లో లుకలుకలు బయటపడ్డాయి. ఇంత కాలం నివురుగప్పిన నిప్పులా ఉన్న మిల్లర్ల రాజకీయం రచ్చకెక్కినట్లైందంటున్నారు. ఇంత కాలం ఒక్కటిగా ఉన్న మిల్లర్లు నాలుగు యూనియన్‌లుగా విడిపోయారు. దీంతో సమావేశాలకు ఎవరిని పిలువాలి, ఎవరు బాధ్యత వహిస్తారో తెలియక అధికారులే అయోమయానికి గురవుతున్నారు. ఏక పెత్తనం ఎప్పుడో అటకెక్కిందంటున్నారు. బైలా లేదు. నిబంధనలు లేవు. రిజిస్ట్రేషన్ లేదు. ప్రభుత్వ పర్యవేక్షణ లేదు. అధికారుల జోక్యం ఉండదు. రాష్ట్ర స్థాయి అసోసియేషన్ గుర్తింపు ఉండదు. 7గురు మిల్లర్లు అనుకుంటే ఓ సంఘం రూపుదిద్దుకుంటుందంట. రెండు సంవత్సరాల క్రితం జిల్లాలోని మిల్లర్ల వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఎన్నికలు జరుగగా పెద్ది వెంకట నారాయణ గౌడ్, పజ్జూరి జయహరి అధ్యక్షులుగా పోటీ పడగా జయహరిపై వెంకటనారాయణ గౌడ్ అప్పుడు ఉన్న 31 ఓట్లలో అధికంగా సాధించి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

ఆ తరువాత జరిగిన పరిణామాలతో 6 నెలల తరువాత బెలిదె వెంకన్న జనగామ జిల్లా రూరల్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియన్ అధ్యక్షులుగా బెల్దె సతీష్ కార్యదర్శిగా మరో సంఘం ఆవిర్భవించింది. ఇటీవలి పరిణామాలతో పజ్జూరి జయహరి గౌరవాధ్యక్షులు పానుగంటి ముత్తయ్య కార్యనిర్వాహక అధ్యక్షులుగా, మాశెట్టి అశోక్ ప్రధాన కార్యదర్శిగా, మర్యాల వెంకటయ్య కోశాధికారిగా జనగామ జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌గా తెరమీదకు రావడమే రెండు రోజుల క్రితం ఓ వేడుకల మందిరంలో ప్రమాణ స్వీకారం చేసింది. చల్లా శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షులుగా రామిని శ్రీధర్ కార్యదర్శిగా జనగామ జిల్లా రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌గా మరో సంఘం నేడో రేపో ప్రమాణ స్వీకారం చేయనుంది.

బగ్గుమన్న విభేదాలు

తమలో ఎలాంటి విభేదాలు లేవని, అంతా ఒక్కటిగానే ఉన్నామని జిల్లాలలోని మిల్లర్లు అంతా బయటకు ప్రకటించుకున్నా రెండు రోజుల క్రితం జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారానికి జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, జిల్లా రూరల్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బెల్దె వెంకన్నలు హాజరు కాలేదు. ప్రోటోకాల్ ప్రకారం తమకు ఆహ్వానం లేదని రూరల్ జిల్లా అధ్యక్షులు వెంకన్న ఆరోపణ. ఎన్నికైన సంఘాన్ని రద్దు చేసిన తరువాత మరో అసోసియేషన్‌ను ఎన్నికల ద్వారా ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందనేది మరో వాదన. జిల్లాకో సంఘం ఉంటే తమకు సౌకర్యంగా ఉంటుందనేది పౌర సరఫరాల శాఖ అధికారుల జవాబు. చట్ట పరిధిలో తామేమి చేయలేమని అధికారులు చాలా రోజుల క్రితమే చేతులెత్తేశారు.

ఎన్నికకు నియామకానికి చాలా తేడా : పెద్ది వెంకట నారాయణ గౌడ్



తాను రెండు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల్లో జనగామ జిల్లా రైస్ మిల్లర్ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యాను, తాను అధ్యక్షునిగా ఉన్న సమయంలో బాయిల్డ్, రా రైస్ మిల్లులకు ప్రభుత్వం ధాన్యం కెటాయించింది, అట్టి ధాన్యానికి సంబంధించిన బియ్యం తిరిగి ప్రభుత్వాని (ఎఫ్‌సిఐ)కి ఇవ్వాల్సిన బాధ్యత నాపై ఉంది, మిల్లర్లు అందరు ఆ బాధ్యతను నెరవేర్చే వరకు తాను అధ్యక్షునిగా ఉన్న అసోసియేషన్‌నే మనుగడలో ఉంటుంది, ఎన్నికకు, నియామకానికి చాలా తేడా ఉంటుందని అందరు తెలుసుకోవాలి.

అంతుబట్టని పొన్నాల వ్యూహం - ఆచరణలో కొమ్మూరి వ్యూహం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రాష్ట్ర స్థాయిలో సీనియర్ కాంగ్రెస్ నేతగా అందరి చేత కొనియాడబడుతున్న టిపిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల రాజకీయ వ్యూహం ఏమిటో అంతుబట్టకపోవడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నాయి. పొన్నాల లక్ష్మయ్య రాజకీయ ఎత్తుగడలను అంచనా వేయలేకపోతున్నారు. నియోజకవర్గంలో ఇంకా ఏమన్నా అంటే ఉమ్మడి జిల్లాలో సైతం ఆయన మాటే వేదంగా పార్టీలో చెలామణి అయ్యిన రోజుల సంగతి వేరు. ప్రస్తుతం పోటా పోటీ రాజకీయాలు నడుస్తున్నాయి. ఒక్క అడుగు మనం వెనుకపడ్డా ఎదుటి వారు రెండు అడుగులు మనకంటే ముందుకు పరుగెత్తే కాలమిది. చాలా కాలంగా పొన్నాల లక్ష్మయ్య నియోజకవర్గం వైపు చూడడం లేదనేది కార్యకర్తల ప్రధాన ఆరోపణ. పార్టీ కార్యక్రమాలను సైతం ఆయన వర్గంగా పేరున్న పార్టీ నాయకులు, కార్యకర్తలే నిర్వహిస్తున్న సంగతి అందరికి తెలిసిందే. నియోజకవర్గంలో ఇంత కాలం డిసిసి అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి ప్రధాన వర్గంగా కొనసాగింది. ఆయన రాజకీయ వ్యూహం ఏమిటో తెలియక అనుచరవర్గమంతా అయోమయానికి, ఆందోళనకు గురై ఎవరి దారి వారు చూసుకునే పరిస్థితి జంగా కల్పించారు. అనూహ్యంగా జంగా రాఘవరెడ్డి వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి తనంతట తానుగా వెళ్ళిపోయారు. అక్కడే తన రాజకీయ భవిష్యత్తును వెతుక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కార్యకర్తలకు, నాయకులు దిశా నిర్దేశం చేస్తూ స్థానికంగా అందుబాటులో ఉండాల్సిన పొన్నాల లక్ష్మయ్య జనగామ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని కార్యకర్తలు, నాయకులు బహిరంగంగానే వాపోతున్నారు. ఇంత కాలం జంగా వర్గంగా పేరున్న వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిన సంగతి తెలిసిందే. వారందరు ఇప్పుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వర్గంలో చేరిపోయినట్లే. పొన్నాల వర్గంలో ఉన్న పార్టీ శ్రేణులకే ఆయన వ్యూహాలు అంతుబట్టక ఎటూ తేల్చుకోలేకపోతున్నారని పరిశీలకు చెబుతున్నారు. త్వరలోనే తెలంగాణ శాసన సభకు ఎన్నికల ప్రక్రియను మొదలుపెట్టబోతున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తన ప్రయత్నాలను మొదలు పెట్టిన నేపథ్యంలో 40 ఏళ్ళ పొన్నాల ప్రస్థానంపై అవలోకనం చేసుకోవల్సిందే.

జనగామలో ఇదీ పొన్నాల ప్రస్థానం

జనగామ నియోజకవర్గంలో 4 దశాబ్దాలుగా ఎన్నికలు నిర్వహించిన ప్రతి సారి పొన్నాల లక్ష్మయ్య ఇక్కడి నుండే పోటీ చేశారు. 1984, 1989, 1994, 1999, 2004, 2009, 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల రణరంగంలో పోటీ పడ్డారు. 8 పర్యాయాలు పోటీ చేసి 4 సార్లు గెలిచి 3 పర్యాయాలు మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. రెండు సార్లు టిడిపి బలపరిచిన సిపిఎం అభ్యర్థుల చేతిలో మరో రెండు సార్లు ప్రస్తుత శాసన సభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేతిలో ఓటమి చెందారు. 1984, 1994 ఎన్నికల్లో రెండు సార్లు తనను ఓడించిన సిపిఎం అభ్యర్థులపై 1989, 1999 ఎన్నికల్లో మరో రెండు పర్యాయాలు విజయ బావుట ఎగురవేశారు. 1989లో తెలుగుదేశం బలపరిచిన సిపిఎం అభ్యర్థి ఏసిరెడ్డి నర్సింహారెడ్డిపై గెలిచి మత్స్య శాఖ మంత్రిగా మొదటి సారిగా బాధ్యతలు చేపట్టారు.

2004 ఎన్నికల్లో గెలిచి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రిగా క్యాబినెట్‌లో చేరి జలయజ్ఞంలో కీలకపాత్ర పోషించారు. ఆ తరువాత 2009లో జరిగిన ఎన్నికల్లో గెలిచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడే వరకు రాష్ట్ర మంత్రి వర్గంలో కొనసాగారు. ఇక అంతకు ముందు 1984 లో ఎన్నికల్లో టిడిపి బలపరిచిన సిపిఎం అభ్యర్థి ఏసిరెడ్డి నర్సింహారెడ్డి చేతిలో, 1994లో టిడిపి బలపరిచిన సిపిఎం అభ్యర్థి సి.హెచ్.రాజారెడ్డి చేతిలో, 2014, 2018 ఎన్నికల్లో ప్రస్తుత శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేతిలో ఓటమిని చవి చూశారు. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో చేర్యాల నుండి ఆయన కోడలు వైశాలి ఎమ్మెల్యేగా పోటీ చేసి సిట్టింగ్ ఎమ్మెల్యే, అప్పటి టిఆర్ఎస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు.

తన వ్యూహాన్ని ఆచరణలో చూపిస్తున్న కొమ్మూరి



పిసిసి సభ్యులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తన రాజకీయ వ్యూహాలను స్పష్టంగా ఆచరణలో చూపిస్తున్నారని చెబుతున్నారు. రాజకీయ క్షేత్రంలో కలియతిరుగుతూ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. హాత్ సే హాత్ పాదయాత్రలతో జనగామ నియోజకవర్గాన్ని ఓ చుట్టు చుట్టి వచ్చిన ఆయన పట్టణంలో కూడా గడపగడపకు ఓ పర్యాయం మొక్కి వచ్చారు. తనను గెలిపించాలని కోరుతూ పార్టీ సిద్ధాంతాలను, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. రంజాన్ సందర్భంగా ఇటీవలనే ముస్లింలకు జనగామ, చేర్యాలలో ఇఫ్తార్ విందునిచ్చి ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ పార్టీలోని అన్ని వర్గాల వారికి ఆయన స్వాగతం పలుకుతున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటి వరకు మూడు వర్గాలుగా విడిపోయి రాజకీయాలు నడిపిన కార్యకర్తలు, నాయకులు ఇప్పుడు కొమ్మూరి బాట వైపు అడుగులు వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. గత ఎన్నికల్లో పొన్నాల లక్ష్మయ్యే తనను కాంగ్రెస్ పార్టీకి తీసుకువచ్చారని, 2023 ఎన్నికల్లో పార్టీ టికెట్ తనకే వస్తుందని, అందుకు పొన్నాల లక్ష్మయ్య ఆశీష్షులు కూడా ఉంటాయని ఇటీవల నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మూరి ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రస్తుతమున్న జనగామ నియోజకవర్గంలో పట్టణం మినహా మిగతా ప్రాంతమంతా పాత చేర్యాల నియోజకవర్గానిదే కావడంతో ఆ ప్రాంతమంతా ఆయనకు కొట్టిన పిండే. ఎవరి వ్యూహాలు విఫలమౌతాయో, ఎవరి వ్యూహాలు ఫలిస్తాయో వచ్చే ఎన్నికల నాటికి తేలిపోనుంది.

మాటలే.. చేతల్లేవ్...



నవతెలంగాణ-చెన్నారావుపేట

రోజుకో మాట పూటకో అబద్ధంలు చెప్పడం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, నైజం అని మండలంలో కోట్ల రూ వ్యాయంతో అభివృద్ధికి శిల పలకాలు వేసి నెలలు గడుస్తున్న ఇంతవరకు తట్టెడు మట్టి, లొట్టెడు నీళ్ల పోయలేదని మాటలు తప్ప చేతల్లెవ్వని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారిపై వంట వార్పు, నిరసన, రాస్తారోకోలను నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిర్వహించిన సర్వేలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి ప్రజల్లో ఆదరణ కరువైందని ఆ విషయాన్ని తెలుసుకొని ఇప్పుడు మేక వన్నె పులిలా అభివద్ధి పనుల పేరిట ప్రజల్లో తిరుగుతూ, ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడావిడిగా శిలాఫలకాలు వేస్తూ కోట్లల్లో నిధులు మంజూరైనట్లు ఆశలు చూపిస్తూ దళిత బంధు పేరుతో ఓట్లను దక్కించుకునేందుకు ప్రజలను, దళితులను మరోసారి మోసం చేయాలని చూస్తున్నాడని అబద్దాలు తప్ప నిజాలు మాట్లాడలేని నిన్ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. చొక్కాలే దిక్కులేని నువ్వు వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని, దళిత ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ భూకబ్జాలకు పాల్పడి వేల కోట్లు రూపాయలు సంపాదించుకొని పచ్చి అబద్దాలు చెప్పుకుంటూ గ్రామాల్లో తిరుగుతున్నవని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విస్తరిస్తున్న తరుణంలో పార్టీ యొక్క ప్రభాల్యాన్ని తగ్గించలేరని పదో తరగతి పరీక్షలు మొదలుకొని గ్రూప్1, గ్రూప్ 2 వరకు లీకేజీల పర్వం, లిక్కర్ స్కాం, రాష్ట్ర ప్రభుత్వ యొక్క బలహీనతను వెక్కిరిస్తూ దొంతి మాధవరెడ్డి హాత్ సే హాత్ జూడో యాత్రను నిర్వహిస్తున్నారని రాష్ట్రంలో ఉన్న కేసీఆర్, కేటీఆర్ ఆస్తులను కాపాడుకోవడం కోసం ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం రాష్ట్రంలో లీకుల పర్వాన్ని కొనసాగిస్తూ వేల కోట్ల రూపాయలను దండుకుంటున్నారని ఎద్దువ చేశారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు నన్ను బోయిన రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, తప్పెట రమేష్, మండల నాయకుల భూక్య సురేష్ ,పోలే పెల్లి బిక్షపతి, జోరు వీరయ్య, బొమ్మ కంటి రాజు, సర్పంచులు, ఉప సర్పంచులు, క్లస్టర్ బాధ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని భారీ ర్యాలీ



నవతెలంగాణ-మహబూబాబాద్

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మహబూబాబాద్‌లో టీఎస్ సిపిఎస్ ఈయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెన్షన్ కాన్సిట్యూషనల్ మార్చ్ అనే పేరుతో నిర్వహించిన ఈ ర్యాలీలో ఉద్యోగులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని లోప భూయిష్టమైనటువంటి సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఏక కంఠంతో నినాదాలు చేశారు. జిల్లా అధ్యక్షుడు నాగమణి అధ్యక్షుడు జరిగిన సభలో రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి మాట్లాడారు. కేంద్రంలోని పిఎఫ్ ఆర్డీఏ చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు మా పోరాటం ఆగదని అన్నారు. సిపిఎస్ విధానంలో రిటైర్ అయిన తర్వాత వచ్చే పెన్షన్ అసరా పెన్షన్ కన్నా తక్కువ వస్తుందని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పిఎఫ్ ఆర్డీఏ చట్టాన్ని పూర్తిగా రద్దుచేసి పాత పెన్షన్‌ని అమలు పరచాలని కోరారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ ఆధ్వర్యంలో ఇప్పటికే గ్రాట్యుటీ ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నామని పాత పెన్షన్ కూడా త్వరలోనే సాధించుకుంటామని అన్నారు. మరోముఖ్యఅతిథి రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల ఏకైక నిదానం సిపిఎస్ అంతమని దానికోసం దశల వారి పోరాటాలు చేస్తామని అందుకు ఉద్యోగ ఉపాధ్యాయుల సంపూర్ణ మద్దతు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూసపాటి నాగముని గోపు లక్ష్మీకాంత్ జిల్లా కోశాధికారి మల్లేశం జిల్లా కార్యవర్గ సభ్యులు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరన్న ,అశోక్ కుమార్ వివిధ సంఘాల నాయకులు టీజీవో అధ్యక్షులు హరికోట్ల రవి, పిఆర్టియు టీఎస్ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, టిపిటిఎఫ్ అధ్యక్షులు చుంచు శ్రీశైలం, టీఎన్జీవో అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, టీఎస్ టిటిఎఫ్ అధ్యక్షులు వీరు నాయక్ జీజేసిపిఏ అధ్యక్షులు సదానందం, వైద్య విధాన పరిషత్ బాధ్యులు డాక్టర్ రాజకుమార్, ఎస్సీ ఎస్టీ సంఘం ప్రభాకర్, ఎస్టీటీఎఫ్ అధ్యక్షులు ప్రవీణ్, టీఎస్ బాధ్యులు జి రవీందర్ మున్సిపల్ అసోసియేషన్ ఉద్యోగ బాధ్యులు రమేష్ మరియు అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మహిళా సభ్యులు, సిపిఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నవతెలంగాణ-బచ్చన్నపేట



క్రమశిక్షణ ధాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి అన్నారు. మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సోదరులకు పొన్నాల లక్ష్మయ్య ఆదేశానుసారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన ఖురాన్ గ్రంథం రంజాన్ మాసంలోనే అవతరించింది కాబట్టి ప్రతి రంజాన్ మాసంలోనే ఈ పండుగను జరుపుకోవాలని ఆనవాయితీగా వస్తుందన్నారు. ప్రతి పండుగ వెనుక ఒక సందేశం దాగి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారం రెడ్డి, మండల అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, ఓబీసి జిల్లా ఉధ్యక్షుడు చెరు కూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మహిళా అధ్యక్షురాలు వేనువందన, ఉపాధ్యక్షుడు దాచేపల్లి రాజయ్య, అలవాల రమేష్ ,నీల మల్లికార్జున్,మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి అండగా తోటి మిత్రులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎస్ఎస్‌సీ క్లాస్ మేట్ దాచేపల్లి శ్రీనివాస్ ఇద్దరీ కమార్తెల పేరు మీద ఎస్ఎస్‌సీ మిలీనియం బ్యాచ్ (1999-2000) సహాయనిధి నుండి ఒక్కొక్కరి మీద 40 వేల చొప్పున 80 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేసి కుటుంబ సభ్యులకు అందించారు. రాబోయే రోజులలో వారికి ఎలాంటి సహాయం అవసరం ఉన్న ఎస్ఎస్‌సీ మిలియన్ బ్యాచ్ నుండి సహకారం అందిస్తామని మిత్రులందరూ తెలపడం జరిగింది.గత అక్టోబర్లో ఎస్ఎస్‌సీ మిలియమ్ బ్యాచ్ గెట్ టుగెదర్ పార్టీలో మిత్రులందరూ కలిసి సహాయ నిధిని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దానిలో భాగంగా సహాయనిధికి ప్రతి ఒక్కరు నెలకు100/-చొప్పున జమ చేయడం జరుగుతుంది. ఎవరికైనా ఏదైనా ఆపద వచ్చినప్పుడు ఆ సహాయనిది నుండి అందించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సీ మిలియన్ బ్యాచ్ మిత్రులు మడూరి వెంకటేష్, నీల కుమారస్వామి, బొమ్మెన శ్రీనివాస్, కుడికాల సతీష్, గొట్టె కర్ణాకర్, కొత్త శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్,ఉపేందర్, భాస్కర్, చంద్రారెడ్డి, విగ్నేశ్వర్, ప్రసాద్, గణేష్,మల్లారెడ్డి, రంజిత్ రవికుమార్, యాదగిరి పాల్గొన్నారు.

మోడీ వ్యతిరేక విధానాలపై పోరాటానికి సన్నద్ధం కండి

నవతెలంగాణ-మహబూబాబాద్



మోడీ అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు సన్నద్ధం కావాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నల్లపు సుధాకర్ పిలుపునిచ్చారు. అఖిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా ఆదివారం కొరవి మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. సంఘం మండల కార్యదర్శి కట్ల కృష్ణయ్య జెండా ఎగరవేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు పరిచినట్లే పరిచి దొంగ దాటుగా వాటిని అమలు చేయాలని చూస్తా ఉంద ని, రైతుల మోటార్లకు మీటర్ల బిగించి రైతుల మీద అధిక భారం పడేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తా ఉందని దీనికి తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మలేడి కోటయ్య, అరుణ, వీరలక్ష్మి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

26న ఛలో మానుకోట : వీహెచ్పీఎస్

నవతెలంగాణ-మహబూబాబాద్



వికలాంగులకు నెలకు 6 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోవీహెచ్పీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి పిలుపు నిచ్చారు.ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మందకొమురమ్మ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశం వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చలగొల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్బూరి వినోద్ రెడ్డి పాల్గొని చలో మహబూబాబాద్ కు తరలి రావాలని కరపత్రాలు విడుదల చేసి అనంతరం మాట్లాడుతూ వికలాంగులకు పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందున వికలాంగులకు వచ్చే 3016 రూపాయలు ఎటు సరిపోవడం లేదు అన్నారు. మందకృష్ణ వికలాంగులకు ఆత్మ బంధువుగా ఉండి వారి కష్టాలను అర్థం చేసుకుని వికలాంగులకు 6000 రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోయే రాష్ట్ర కమిటీ సమావేశానికి అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ గుగ్గిళ్ల పీరయ్య మాదిగ, జిల్లా నాయకులు పాషా, బుడిగె శ్రీరాములు, కొండా వెంకటేశ్వర్లు, భూక్య వెంకన్న, భూక్య వీరన్న, గుగులోతు మోహన్, కాసమల్ల వీరస్వామి, హస్సేన్, గుర్రం ప్రభాకర్, మలోత్ చంద్రశేఖర్, డొంతు వెంకన్న, జలేంద్ర చారి, కందుకూరి నర్మద, పద్మ, పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నిరంజన్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర



మండల పరిధిలోని రెడ్డికుంట తండా, బొమ్మకల్ గ్రామాలకు చెందిన బానోత్ జముకు (50), బుద్ధ పద్మ (56) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్,కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ, బొమ్మకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పొడిశెట్టి రామ్మూర్తి గౌడ్, పొడిశెట్టి శ్రీనివాస్ గౌడ్, పొడిశెట్టి సైదులు గౌడ్, పొడిశెట్టి యాకన్న గౌడ్, రమేష్, బీసు నాగరాజు గౌడ్, కుర్ర జంపయ్య గౌడ్, ధరావత్ శంకర్ నాయక్, బానోత్ గోపాల్ నాయక్, బానోత్ గవాస్కర్ నాయక్, బుద్ధ వెంకన్న తదితరులు ఉన్నారు.


ర్యాలీలో పాల్గొన్న మండల నాయకులు


నవతెలంగాణ-బయ్యారం

జిల్లా కేంద్రంలో జరిగిన కాన్సటుషనల్ పెన్షన్ ర్యాలీలో బయ్యారం మండలం నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా టిఎస్.సీ.పీ.ఎస్.ఈ.యు జిల్లా నాయకులు భానోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా సీపీఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ ను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. సీపీఎస్ ను రద్దు చేయకపోతే ఉద్యమాలను ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎండను సైతం లెక్క చేయకుండా సీపీఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనందుకు పేరు, పేరునా ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిఎస్. టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వీరు నాయక్, రవీందర్ నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా నాయకులు రవి, మోహన్, బిక్కు, కౌసల్య, లక్ష్మి, రామారావు, మురళి, కష్ణ, దస్తగిరి, మధు బాబు, బాలాజీ, భాస్కర్, పద్మ, వీరన్న తావు, రవి, వెంకన్న, సురేష్, భద్రు తదితరులు పాల్గొన్నారు.









ఘనంగా మండలాధ్యక్షుడు జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బయ్యారం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మండల వైస్ ఎంపీపీ తాతా గణేష్ జన్మదిన వేడుకలను ఆదివారం మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యక్షులు రేపాకుల వెంకన్న,రేఖ ఉప్పలయ్య, తొట్టి కృష్ణ, తొట్టి అనిల్, బైగల్ల వీరబాబు, తుడుం రాజేష్, కొమిరెడ్డి సోమిరెడ్డి, ఏనుగుల ఐలయ్య, గంగుల సత్యనారాయణ, తిరుమల ప్రభాకర్ రెడ్డి, బానోత్ మురళికృష్ణ, బానోతు శ్రీను, సురం సుధాకర్ రెడ్డి, వెంకటపతి, చాపల వెంకన్న, గుగులోత్ అనిల్, చెరుకుపల్లి రవి, అడిదెల వీరభద్రం, గంగావతి సురేష్, తేజ, రంజిత్, తరుణ్, నరేష్, శ్రీను, మదన్, రఘుపతి, అశోక్ పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రానికి చెందిన వర్ధినేని సరళ - భూపాల్ రావు వారి తల్లిదండ్రులు వర్ధినేని రాధమ్మ -చలపతిరావు జ్ఞాపకార్థం పర్వతగిరి శ్రీ కంఠమహేశ్వర స్వామి గుడికి ఆదివారం 50 వేల 116 రూపాయలు పర్వతగిరి గీతా పారిశ్రామిక సహకార సంఘానికి విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పుల్లూరు సారయ్య, ఉప సర్పంచ్ రంగు జనార్దన్, గౌరవ అధ్యక్షుడు రంగు కుమార్, కార్యదర్శి తీగల వీరస్వామి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, డైరెక్టర్లు కక్కర్ల యాకాంబరం, దొనికెన దయాకర్, మెరుగు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అక్కడ కష్టం... ఇక్కడ ఖాళీ...

ఓకే గదిలో ఐదు తరగతులు 80 మంది విద్యార్థులు - ఆ భవనాన్ని ఎంఈఓ కార్యాలయానికి ఇవ్వండి - ఉపాధ్యాయ సంఘాల వినతి - జిల్లా అధికారుల నిర్లక్ష్యం



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా అధికారుల నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారింది ఖాళీ చేయబడిన జిల్లా విద్యాశాఖ కార్యాలయాన్ని మండల ఎంఈఓ కార్యాలయంకు కేటాయించకపోవడం మూలంగా విద్యార్థులు నానాఇబ్బందులు పడుతున్నారు. ఒకే గదిలో ఐదు తరగతులు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు అవస్థలు పడుతుండగా 80 మంది విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు.పూర్తి వివరాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలో గత 20 సంవత్సరాల క్రితం ఆర్డీవో కార్యాలయం సమీపంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రానికి విశాల భవనం నిర్మించారు.ఈ భవనంలో మహబూబాబాద్ ఎంఈఓ కార్యాలయం ఏర్పాటు చేశారు. డిప్యూటీ డిఇఓ కార్యాలయాన్ని ఇదే భవనంలో నిర్వహించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఈ భవనంలోనే విద్యా శాఖ కార్యాలయాలు కొనసాగాయి. మహబూబాబాద్ జిల్లా ఏర్పాటు చేసిన క్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి భవనాలు లేకపోవడంతో ఈ మండల విద్యా వనరుల కేంద్రాన్ని డీఈవో కార్యాలయంగా ఏర్పాటు చేశారు.ఆ భవనంలో ఉన్న ఎంఈఓ కార్యాలయాన్ని సమీపంలో ఉన్న గుమ్మునూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలోకి మార్చారు. ఆ పాఠశాల ఆవరణలోఒక గదిలో ఎంఈఓ కార్యాలయం ఏర్పాటు చేశారు. మరొక గదిలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు 80 మంది విద్యను అభ్యసిస్తున్నారు. జిల్లా ఏర్పాటు నుంచి గత ఐదు సంవత్సరాలుగా ఒకే గదిలో అయిదు తరగతిల విద్యార్థులు 80 మంది విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇటీవల నూతన కలెక్టరేట్ సమీకృత భవనం ప్రారంభించారు జిల్లా విద్యాశాఖ కార్యాలయం నూతన కలెక్టరేట్‌లోకి మార్చారు.ఈ క్రమంలో ఖాళీగా ఉన్న పాత విద్యా వనరుల కేంద్రాన్ని ఎంఈఓ కార్యాలయంకు కేటాయించాలని ఉపాధ్యాయ సంఘాలు జిల్లా అధికారులకు విన్నపాలు అందించారు. గత రెండు నెలలుగా విద్యాశాఖ అధికారుల చుట్టూ సంఘాల నాయకులు ప్రదక్షిణలు చేస్తున్నారు. ప్రస్తుత ఎంఈఓ కార్యాల ఆవరణలోఉన్న ఒక్క గదిలో పాఠాలు చదవలేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ప్రస్తుత ఎంఈఓ కార్యాలయం కూడా ఒక్క గదిలోనే కొనసాగుతుంది. ప్రస్తుత ఎంఈఓ కార్యాలయాన్ని విద్యా వనరుల కేంద్రానికి కేటాయించినట్లయితే అటు విద్యార్థులకు ఇటు ఉపాధ్యాయులకు అనుకూలంగా ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి. ఈ మేరకు ఉపాధ్యాయ సంఘాలు జిల్లా అధికారులకు వినతి పత్రం అందజేసి నెల రోజులు గడిచిన ఎలాంటి ఎలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా అధికారులు



స్పందించి ఎంఈఓ కార్యాలయానికి భవనం కేటాయించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి : యూటీఎఫ్ మండల అధ్యక్షులు గొడిశాల సంజీవ

విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి డిఇఓ కార్యాలయం ఖాళీ చేసిన తర్వాత ఆ భవనం ఖాళీగా ఉంది విద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది. ఉపాధ్యాయుల సమావేశాల నిర్వహణ కూడా సమంజసంగా ఉంటుంది.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన కారంపూడి శ్రీనివాస్ అనారోగ్యం కారణంగా మరణించాడు.అతడు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చాలా చూరుగ్గా పాల్గొనే వారు. టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడుగా చాలా సంవత్సరాలు పార్టీ కోసం పని చేశారు.మండల నాయకులు చిట్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వంగ నాగరాజు, చౌదరపల్లి విజయ్ భాస్కర్, మార్పు శ్రీనివాస్ రెడ్డి, వేముల క్రిష్టా రెడ్డి, మీసాల క్రిష్ణ,సోమన్న,గొరిగె మథార్, పార్టీ నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన కత్తుల సోమయ్ ఆదివారం మరణించారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వీరిలో నియోజకవర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్ధు గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ గోసుల శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నగపూరి రాము తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని ఛాగల్ గ్రామానికి చెందిన యాట రంజిత్(23) అనారోగ్యంతో మరణించగా ఆదివారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చేపూరి ప్రభాకర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పొన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

భావ్‌సింగ్ బావాజీ దేవాలయంలో బీఎస్పీ నాయకుల పూజలు

నవతెలంగాణ-గార్ల



మండలంలోని పెద్ద కిష్టాపురం పంచాయతీ అంజనాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ బావ్ సింగ్ బావాజీ వార్షిక ఉత్సవాలలో ఆదివారం బిఎస్పి పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ దేవాలయం, దర్గా గుడి రెండు ఒకే దగ్గర ఉండడం ఒకే రోజే ఉత్సవాలు జరుపుకోవడం ఒక ప్రత్యేకం అన్నారు.ఇలాంటి ఉత్సవాలు హిందూ-ముస్లింల మధ్య తారతమ్యాన్ని తగ్గించి సోదర భావాన్ని మరింతగా పెంచుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న, జిల్లా, మండల నాయకులు లతాకుల కాంతారావు, టి.జయరాం, లోకేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

17వ వార్డు సమస్యలు పరిష్కరించండి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 17వ వార్డు ప్రజలు నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఆ కాలనీ ప్రజలు ఎమ్మెల్సీ టెక్కెళ్ళపల్లి రవీందర్రావును కోరారు. ఆదివారం మహబూబాబాద్‌లో రవీంద్రరావును కలిసి సమస్యలు విన్నవించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో 18వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణు మాధవ్ ఎడ్ల రమేష్, కొండపల్లిపల్లి కరుణాకర్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బీఎస్పీవీకే జిల్లా లీగల్ అడ్వైజర్‌గా అశోక్ నియామకం

నవతెలంగాణ-మహబూబాబాద్

బిఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా లీగల్ అడ్వైజర్‌గా పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది మైలపాక అశోక్ నియమించినట్లు బిఎస్పీ కార్మిక విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఐనాల పరశురాములు తెలిపారు. ఈసందర్భంగా ఐనాల పరశురాములు మాట్లాడుతూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం, బిఎస్పీ కార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ చోల్లేటి మహేష్ బాబు సహకారంతో నియమించినట్లు తెలిపారు. ఈసందర్భంగా బిఎస్పీ కేవి జిల్లా లీగల్ అడ్వైజర్ మైలపాక అశోక్ మాట్లాడుతూ అందరిని కలుపుకొని కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చట్టపరమైన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని నా నియమాకానికి సహాయ, సహకారాలు అందించిన కార్మిక విభాగం రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని కంటాయపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991-92 వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం కనుల పండుగగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. మొదటగా తమతో విద్యనభ్యసించి వివిధ కారణాలతో మృతిచెందిన సహచరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. నాడు పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు నేడు వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలలో స్థిరపడడం గర్వకారణంగా ఉందన్నారు. పాఠశాలలో సభా వేదిక నిర్మించడానికి పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారాన్ని అందిస్తాం అనడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా తమకు విద్యను బోధించిన పలువురు గురువులను ఘనంగా సన్మానించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొండం వెంకట్ రెడ్డి, రాగి శ్రీనివాస చారి, కేతిరెడ్డి భూపాల్ రెడ్డి ,బాల్య రాములు, అశోక్, ప్రేమలత, విమల తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు సాయమందించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆర్థిక స్థిరత్వం కలిగిన వారు పేదలకు సాయమందించాలని జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ కోరారు.రంజాన్ పండుగను పురస్కరించుకొని మండలంలోని ముస్లీం కుటుంబాలకు చెర్లపాలెం ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఎమ్మెస్ భాను రూ. 50 వేల విలువచేసే నూతన వస్త్రాలను అందజేశారు. భర్త, జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ముస్లింలకు అందజేశారు మండలంలోని కంటాయపాలెంలోని 12 కుటుంబాలకు, గోపాలగిరిలోని 10 కుటుంబాలకు, ఖానాపురం, పోలేపల్లి, నాంచారి మడూరు గ్రామాల్లో ఆరు కుటుంబాల చొప్పున నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.పే బ్యాక్ టు ద సొసైటీ అనే నినాదంతో ఉపాధ్యాయురాలు ఎమ్మెస్ భాను ప్రతి ఏడాది బతుకమ్మ క్రిస్మస్ రంజాన్ పండుగలను పురస్కరించుకొని హిందూ ముస్లిం క్రైస్తవులకు వారి కష్టార్జితం లోని కొంత మొత్తాన్ని పేదలకు వెచ్చిస్తున్నారు.ఈ సందర్భంగా జెడ్పి ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఆయా మతాల వారు జరుపుకునే పర్వదినాల సమయంలో సామాజిక కార్యకర్త ఉపాధ్యాయురాలు ఎమ్మెస్ భాను నూతన వస్త్రాలు అందించడం మంచి సంప్రదాయం అన్నారు. సొంత లాభం కొంత మానుకొని సేవలు చేయడం అభినందనీయమన్నారు.నిజమైన సంతోషం సేవలోనే ఉందని మన ఖర్చులు, వేడుకల ఆర్భాటాలు కొంత తగ్గించుకుంటే నిరుపేదల కష్టాలను కొంతైనా తీర్చగలుగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానికులు సైదులు, మదార్, రజాక్, షరీఫ్, షేక్ అలీ, అంజం, శాభాన, ఘోరిబీ, ఖాజాబీ తదితరులు పాల్గొన్నారు.

12 రకాల వస్తువులను ఉచితంగా పంపిణీ చేయాలి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని ప్రజలకు అన్ని దేశం షాప్‌ల ద్వారా 12 రకాల వస్తువులను ఉచితంగా పంపిణీ చేయాలని ప్రగతిశీల యువజన సంఘంజిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల యాకయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని అప్పారాజుపల్లి గ్రామంలో రేషన్ షాప్ వద్ద ఆయన మాట్లాడుతూ రాయితీలు కార్పొరేట్లకు కాదు పేదలకు ఇవ్వాలని అనే నినాదంతో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దశల వారి ఆందోళన ఉద్యమం చేపడుతున్నామన్నారు ఒక్కొక్కరికి కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు,రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు సన్న బియ్యం, నూనె,కందిపప్పు,చింతపండు, చెక్కెర, టీ పొడి,ఉప్పు,కారం,పసుపు, గోధుమలు,పల్లీలు ఉచితంగా ఇవ్వాలని, వంటగ్యాసును సగం సబ్సిడీ ద్వారా అందించాలని కొత్తవారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇవ్వాల్సిన రేషన్ సరుకులను మాత్రం ఉచితాలు సరికాదు అంటూ ఒక్కొక్కటి ఒక్కొక్కటి రద్దు చేసుకుంటూ నేడు చివరికి కేవలం బియ్యం మాత్రమే పంపిణీ రాజ్యాంగ విరుద్ధమని ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు.బ్యాంకులు,ప్రభుత్వాలు కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ పేదలకు మొండి చేయి చూపటం సరికాదని దీనిపైన రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. మహబూబాబాద్ జిల్లాలో గ్రామ గ్రామాన పేద ప్రజల వద్దకు పోయి సంతకాల సేకరణను చేస్తూన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిలు మల్లయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ తిరుపతయ్య ఆశయాలను కొనసాగిద్దాం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మండలంలోని తాటికొండ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ అక్కనపల్లి తిరుపతయ్య ఆశయాలను కొనసాగిద్దామని సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. ఆదివారం జరిగిన కామ్రేడ్ తిరుపతయ్య సంస్మరణ సభ పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాటి నిజం నిరంకుశపాలన, పెత్తందారులు, భూస్వాముల పాలనకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన తిరుపతయ్య, భూస్వాముల ఆగడాలను ఎదిరించి ఈ ప్రాంత ప్రజల విముక్తి కోసం పోరాటం చేశాడని కొనియాడారు. నేటి యువతరం తిరుపతయ్య జీవిత చరిత్ర అనుసరించి ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం దేశంలో ఫాసిస్ట్ ప్రభుత్వం ఉందని, మతం పేరిట కుల, ప్రాంతాల భేదాల పేరిట మధ్య చిచ్చు పెడుతూ ప్రజలను విభజించి, రాజకీయాలు చేస్తూ మనువాదానికి ఊతం ఇచ్చే కుట్రలు చేస్తూ, దేశాన్ని నాశనం చేసే దిశగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. తిరుపతయ్యకు నిజమైన నివాళిగా ఫాసిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. మే 1న మేడే సందర్భంగా మండలంలోని అన్నీ గ్రామాల్లో కార్మిక, కర్షక, అన్ని కార్మిక రంగాలు, యువత, రైతు సంఘం, విద్యార్థి, మహిళ లోకం, అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండాను ఎగురవేయాలని, ప్రజలు ఎర్ర జెండా నాయకత్వంలో చైతన్యవంతం కావాలని సూచించారు. సమసమాజ స్థాపన కేవలం ఎర్రజెండాతోనే సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొడెపాక యాకయ్య, రజక సంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు, నాయకులు సిద్దుల సుదర్శన్, చిలుముల్ల భాస్కర్, ఉమ్మగోని రాజు, లింగబోయిన కుమారస్వామి, తోక రాజు, నర్సింహులు, గాజుల రమేష్, పూల శ్రీను, పెద్దిరెడ్డి, కనకయ్య, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన ప్రతీ రైతుకు పరిహారం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నర్సంపేట

వడగండ్ల వర్షాలకు అపారంగా దెబ్బతిన్న పంటలపై ప్రతి రైతుకు నష్ట పరిహారం త్వరలోనే అందజేస్తుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఆదివారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వడగండ్ల వానలకు పంటలు దెబ్బతిని తీవ్ర నష్టాన్ని చవిచూసిన రైతుల కంట కన్నీరు తూడ్చి పరిహారంతో ఆదుకుంటామని సీఎం కేసీఆర్ భరోసానిచ్చారని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు పంటలను సర్వే చేసి ఇటీవల సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేశారన్నారు. రాష్ట్రంలోనే నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక విస్తీర్ణంలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. 32,649 మంది రైతులు 37,498 ఎకరాలలో వివిధ పంటలు నష్టం వాటిల్లినట్లు సర్వే నివేదికలో పేర్కొన్నారని చెప్పారు. నర్సంపేట మండలంలో 5800 మంది రైతులు 5300 ఎకరాలు, దుగ్గొండి మండలంలో 8374 మంది రైతులు 19,292 ఎకరాలు, చెన్నారావుపేటలో 5329 మంది రైతులు 5605 ఎకరాలు, ఖానాపురంలో 4332 మంది రైతులు 6453 ఎకరాలు, నల్లబెల్లిలో 3049 మంది రైతులు 3505 ఎకరాలు, నెక్కొండలో 6205 మంది రైతులు 6260 ఎకరాలలో పంటలు నష్టపోయినట్లు తెలిపారు. ఈ నివేదికలు నేషనల్ డిజిస్టర్ మేనేజ్‌మెంట్ సెక్రటరీకి అందాయని సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ప్రకటించిన ప్యాకేజీ ప్రకారం త్వరలోనే ఎకరాకు రూ. 10 వేల నష్ట పరిహారం అందించడానికి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టనుందన్నారు. 2022 జనవరి 11న వడగండ్ల వానలకు దెబ్బతిన్న మిర్చి, వరి, మొక్కజొన్న పంటలపై రైతులకు ఇన్‌పుడ్ సబ్సిడీ చెక్కుల పంపిణీ 50 శాతం పూర్తి అయిందని మిగిలిన రైతులకు త్వరలోనే అధికారులు అందజేస్తారని తెలిపారు.

ఉత్తర యుద్ధానికి అనూహ్య స్పందన : కేంద్రం కండ్లు తెరువాలి

ఈజీఎస్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేయాలనే డిమాండ్‌పై చేపట్టిన ఉత్తర యుద్ధంలో రైతులు, కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ కేంద్రంపై నిరసన తెలుపుతున్నారన్నారు. అనుసంధానంచ చేయడం వల్ల ప్రతి రైతు ఆర్థికంగా వృద్ధి చెందుతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తేసే కుట్ర చేస్తుందని ఈ యేడాది 50 శాతానికి పైగా బడ్జెట్‌ను కుదించడమే ఇందుకు నిదర్శమన్నారు. 5 యేండ్ల క్రితమే సీఎం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించగా ఇప్పటి వరకు పట్టించుకోకపోవడం కూలీలు, రైతుల పట్ల ఏమాత్రం పట్టింపు ఉందో తెల్పుతుందని విమర్శించారు. వెంటనే కేంద్రం కండ్లు తెరువకపోతే రైతులను, కూలీలను ఏకం చేసి మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చే పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

గోపుర నిర్మాణానికి విరాళం అందజేత

నవతెలంగాణ-దేవరుప్పుల



దేశ సంస్కృతి సాంప్రదాయాలలో దేవాలయాల పాత్ర ప్రముఖమైంది తెలంగాణను పాలించినటు వంటి కాకతీయులు వేయి స్తంభాల గుడి చారిత్రక రామప్ప వంటి ఆలయాల నిర్మాణం కోసం పాటుపడ్డారు. వారి స్ఫూర్తితోనే మనం ముందుకు సాగుదాం అని సామాజిక యువ నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన గౌడ కులస్తులు హైదరాబాదులోని శ్రీకాంత్ గౌడ్‌ను తన స్వగృహంలో ఆదివారం కలిసి గ్రామంలోని కంఠమహేశ్వర స్వామి గోపుర నిర్మాణానికి సహాయ సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించిన యువ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ గోపుర నిర్మాణ మొత్తం ఖర్చు 2 రెండు లక్షల 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు. సందర్భంగా గ్రామ గౌడ కులస్తుల తరఫున శ్రీకాంత్ గౌడ్‌కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్,పాలకుర్తి దేవస్థాన కమిటీ డైరెక్టర్ తీగల సత్తయ్య,జిల్లా గ్రంథాలయ కమిటీ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, కారుపోతుల యాదగిరి కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, బబ్బూరి నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మానవ బంధాలను.. ప్రతిభింభించే బలగం సినిమా

నవతెలంగాణ-రాయపర్తి

కనుమరుగవుతున్న మానవ బంధాలను సజీవ సాక్షంగా దృశ్యమాలిక రూపంలో ప్రతిబింబించే బలగం సినిమా అపురూప దృశ్య కావ్యమని మైలారం సర్పంచ్ తెతాకుల సుమతి యాదవ్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మైలారం ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో బలగం సినిమాను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

సికింద్రాబాద్ మాజీ ఎంపీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు అంజన్ కుమార్ యాదవ్ సమక్షంలో ఆదివారంజిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు బోయిన శ్రీనివాస్, మండలం నేలపోగుల ఎంపీటీసీ గుగ్గిల నర్సయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ గైని ప్రవీణ్, గైని అబ్బయ్య, ఆకుల విజయ్, గైని ఆంజనేయులు, మంతెన కృష్ణ, గుగ్గిళ్ళ ప్రభాకర్, చిరుపాటి కుమార్, తూర్పాటి ఉప్పలయ్య భాస్కర్, ఆకుల సాయి ప్రసాద్, కోల నవీన్, తేరాల శ్రీకాంత్, గోగు భాస్కర్, వడ్లకొండ శ్రీధర్, సముద్రాల శ్రీధర్, గైని నవీన్, మైల రాజు, గైని శ్రవణ్, మైల సతీష్, గుగ్గిళ్ళ సాగర్, గుగ్గిల నాగరాజు, గుగ్గిల సంకీర్త్, గుగ్గిళ్ళ ఉదయ్, గుగ్గిల దయాకర్ ,పస్నీరు అరుణ్, వడ్లకొండ అఖిల్, సురుగురు ప్రవీణ్, అబ్బాస్, బోడ వేణు, బొల్లిపెల్లి సందీప్, మందుగుల సుమంత్ వీరితో పాటు 100 మంది యువకులు కాంగ్రెస్‌లో చేయడం జరిగింది నేలపోగుల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి : నవీన్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కార్యకర్తలకు సూచించారు. ఆదివారం మండలంలోని కొండాపురంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆత్మీయ సమ్మేళనం జయప్రదం పై కార్యకర్తలు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు, కార్యకర్తల కుటుంబాలను ఆదుకునేందుకు, కార్యకర్తల బాగోగులు తెలుసుకునేందుకు ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొండాపురం గ్రామ ఇన్చార్జి కమ్మగాని రమేష్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి లావుడియా మల్లు నాయక్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గడ్డం కిరణ్, సర్పంచ్ మంగ భాగ్యమ్మ సోమయ్య ఎంపీటీసీ లావుడియా లలిత దేవేందర్, మాజీ సర్పంచ్ గడ్డం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

బల్దియా వర్క్ ఇన్స్పెక్టర్ రా.. మజాకా..!

నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న ఓ వర్క్ ఇన్స్పెక్టర్ - చోద్యంగా చూస్తున్న సంబంధిత అధికారులు

నవతెలంగాణ-వరంగల్

బాలసముద్రంలోని బల్దియా వాహనాల మరమ్మతుల షెడ్డులో వాహనాల మరమతుల విషయంలో ఓ వర్క్ ఇన్స్పెక్టర్ ఇష్టను రీతిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెలువెత్తున్నాయి.బల్దియా పరిధి బాలసముద్రంలోని బల్దియాకు సంబంధించిన వాహనాల మరమత్తు కోసం షెడ్‌లో చాలా వాహనాలు చిన్న పాటి మరమత్తు కోసం వచ్చిన మరమత్తులు చేయకుండా ప్రక్కకు పెడుతున్నారని తద్వారా డ్రైవర్లు పలుమార్లు షెడ్డు దగ్గరకు ప్రదక్షిణలు చేస్తున్నారని సమాచారం.వాహనాల రిపేర్ బాలసముద్రం షెడ్డువద్ద ఓ ఒప్పంద వర్క్ ఇన్స్పెక్టర్ ఉన్నత అధికారులు మాటలను సైతం లెక్కచేయకుండా వ్యవహ రిస్తున్నారని పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. తనకు అనుకూలంగా ఉన్న వారి వాహనాలు రిపేర్‌కు వస్తే గంటల్లో రిపేర్ చేస్తున్నారని, అదే ఆ వర్క్ ఇన్స్పెక్టర్ కు గిట్టని డ్రైవర్ల నడిపే వాహనాలు రిపేర్ కోసం వస్తే ఎదో ఒక సాకు చూపి నెలలు గడిచిన వాహనాలు మరమతులకు నోచుకోవడం లేదని వాహన చోదకులు గుసగుస లాడుతున్నారు. సదరు వర్క్ ఇన్స్పెక్టర్‌కు అనుకూలంగా ఉన్న ఓ డ్రైవర్ ఏకంగా బయోమెట్రిక్ యంత్రాన్ని ఇంటికే తీసుకెల్లుతున్న దని అందువల్ల కొంత మంది సిబ్బందిని హాజరు వేసే విషయంలో ఇబ్బంధులకు గురిచేస్తున్నరని పలువురు వాపోతున్నారు. బల్దియా వాహనాల రిపేర్ కు వస్తే డ్రైవర్లు సమాచారం కోసం ఫోన్ చేస్తే కనీసం ఫోన్ లిఫ్ట్ చేయక విధుల్లో నిర్లక్ష్యానికి నిదర్శనంగా వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సదరు వర్క్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.



ఎంపీపీ తీరుపై విరక్తితో అవిశ్వాస తీర్మానం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఎంపిటీసీల పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఎంపీపీపై విరక్తితో అవిశ్వాస తీర్మానం పెట్టడం మంచిదని భావించినట్లు వెంకటాద్రి పేట ఎంపిటిసి ఎన్నకూస కుమార్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు, అధికార పార్టీ ఎంపిటిసి కంకటి రవీందర్, అసమ్మతి ఎంపిటిసి సభ్యులు ఆరోపించారు. ఆదివారం చిల్పూర్ మండలకేంద్రంలో ఎంపిటిసిలు హాజరై విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమకు ఎంపిపిపై ఏలాంటి వ్యక్తిగత ద్వేషాలు లేవని,అభివృద్ధి పనులు, నిధుల వివరాల్లో తమతో కలుపుకుని అభివృద్ధికి సహకరిస్తే తాము స్వీకరిస్తామని అన్నారు. ఒక్కసారైనా ఎంపిటిసి సభ్యులమైనా తమకు గౌరవం ఇచ్చారాని ప్రశ్నించారు. తమ ఏ బడా నాయకుడు లేడని స్పష్టం చేశారు. ఎంపిపి చేసిన సవాల్ స్వీకరిస్తున్నామని, నిధులు దుర్వినియోగం చేయనట్టైతే బహిరంగ చర్చకు సిద్ధమని, అధికారులు కూడా తప్పుడు తీరుగా ప్రవర్తిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఒక్కసారి కూడా తమ పరిధిలో అభివృద్ధి, సంక్షేమంలో తమకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి భూక్య సరిత, ఎంపిటిసిలు మారేపల్లి లలితా శ్యాం రెడ్డి, భూక్య యాదగిరి, మారబోయిన ఎల్లమ్మ, తాళ్ళపల్లి ఉమాసమ్మయ్య, సాదం నర్సింహులు పాల్గొన్నారు.

మానవత్వానికి ప్రతీక రంజాన్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మానవత్వానికి ప్రతీక రంజాన్ పండగని ఎస్సై తోట మహేందర్ అన్నారు. రంజాన్ పర్వదిన సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని ముస్లిం మసీదులో మత గురువు, మత పెద్ద ఎండి అయుం ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, రంజాన్ విశిష్టతను కుల మతలకతీతంగా మానవత్వంతో మెలగడమే సాటి మానవుల పట్ల ఆలోచించి కష్టనష్టాలలో ఉన్నటువంటి ఏ కులం ఏ మతం వారైనా ఇబ్బందుల్లో ఉంటే వాళ్లను ఆదుకుంటూ వాళ్ళ కూడా రంజాన్ పండుగ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అల్లాను ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విత్తన శుద్ధితోనే అధిక దిగుబడి సాధ్యం

ఆగ్రోస్ ఎండీ కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



పంటల సాగులో విత్తన శుద్ధి ఎంతో కీలకమని, తద్వారా అధిక దిగబడి సాధ్యమౌతుందని తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గంట్లకుంటలో ఆగ్రోస్ ఆధ్వర్యంలో రైతులకు వరి, మిర్చి, పత్తి పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యతను రైతులకు వివరించి, పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులు అధిక దిగుబడి సాధించాలంటే నాణ్యమైన విత్తనం ఎంపిక ఎంత ముఖ్యమో.. విత్తన శుద్ధి చేసుకొని విత్తనాన్ని నాటడం అనేది కూడా అంతే ముఖ్యం అన్నారు. కంటికి కనిపించని శిలీంధ్రాలు, పురుగుల దాడి నుంచి విత్తనాలను రక్షించుకోవాలంటే విత్తన శుద్ధి ఎంతైనా అవసరమని తెలిపారు. విత్తనశుద్ధి చేయడంవల్ల విత్తనం ద్వారాగాక నేల ద్వారా వచ్చే తెగుళ్లను ఆదిలోనే అరికట్టవచ్చునని పేర్కొన్నారు. నారు పోసిన 20 నుండి 28 రోజుల్లోగా నాటు వేయాలన్నారు. తద్వారా నాటు ఎదుగుదలతో పాటుగా, అధిక పిలకలు వస్తాయన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం ఫీల్డ్ ఆఫీసర్ చింతకింది సందీప్, రావుల మహేందర్, కడారి ఉపేందర్, బొమ్మగాని శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

టిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు సోషల్ మీడియా బాధ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కోరారు. ఆదివారం మహబూబాబాద్ నిరంతర గార్డెన్లో నిర్వహించిన సోషల్ మీడియా బాధ్యతల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు సోషల్ మీడియా బాధితులు పార్టీ కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రభుత్వ పథకాలను కార్యకర్తలకు అందజేయాలని విస్తృత ప్రచార నిర్వహించాలని సూచించారు.మహబూబాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నుండి విచ్చేసిన నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి సోషల్ మీడియా వారియర్స్‌కి దిశ నిర్దేశం చేసి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సోషల్ మీడియా వారియర్స్‌కు గుర్తింపు కార్డులు ట్యాబ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

రంజాన్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మరిపెడ



తెలంగాణలోని అన్ని వర్గాల సంక్షేమం తెరాస ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని డోర్నకల్ శాసన సభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ అన్నారురాష్ట్రంలో మత సామరస్యానికి ప్రతీకగా బిఆర్ఎస్ ప్రభుత్వం పండగలకు ప్రాధాన్యమిస్తూ ఆయా వర్గాల ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ ఇండోర్ స్టేడియంలో రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావుతో కలిసి రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. డోర్నకల్ నియోజకవర్గంలోని4 మండలాలు మరిపెడ నరసింహుల పేట, చిన్న గూడూరు, దంతాలపల్లి పేద ముస్లింలకురంజాన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రెడ్యానాయక్ కొంత మంది లబ్ధిదారులకు అందజేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో తెరాస ప్రభుత్వం హిందువులకు బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్లకు, ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద ప్రజానీకానికి రంజాన్ కానుక అందించడం జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ మత సామరస్యానికి ప్రతీకగా నిలిపె లక్ష్యంలో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పండగలు అనేవి సంతోషంగా సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని అన్నారు. అయితే పండుగల వేళ నిరుపేద ప్రజానీకం నూతన వస్త్రాలు తెచ్చుకునే పరిస్థితి లేకపోవడం గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయా వర్గాల ప్రజలకు పండగ వేళ బట్టల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవి, ఎంపీపీ అరుణ రాంబాబు, జెడ్పిటిసి శారద రవీందర్, వైస్ ఎంపీపీ బుచ్చిరెడ్డి, తాసిల్దార్ పిల్లి రాంప్రసాద్, కౌన్సిలర్లు, కోఆప్షన్స్ మెంబర్స్ మక్సుద్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ లతీఫ్, మండల మైనార్టీ అధ్యక్షులు హబీబుద్దీన్, మండల ఆర్గనైజర్ యాకుబ్ పాషా, మాజీ కో ఆప్షన్ సభ్యులు అయుబ్ పాషా పాల్గొన్నారు.

ప్రపంచ సాహితీ బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న జనగామ కవి,కళాకారులు



నవతెలంగాణ-జనగామ

శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఇటీవల తిరుపతిలో రెండు రోజుల పాటు జరిగిన 48 గంటల ప్రపంచ సాహితి బ్రహ్మోత్సవాలల్లో పాల్గొన్న జనగామ కవి, కళాకారులకు అభినందన సభ నిర్వహించారు.ఆదివారం జనగామ కవులు కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ సభను ఎర్పాటు చేశారు. జనగామ రచయితల సంఘం (జరసం) అధ్యక్షుడు అయిలా సోమనర్సింహచారిఈ సభకు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక కన్వీనర్ జి.కృష్ణ మాట్లాడుతూ కళలకు, సాహిత్యానికి ఎల్లలు లేవని అన్నారు.కళలకు కణాచి అయిన జనగామ ప్రాంతం కళా, సాహిత్య రంగాల్లో అగ్రస్థానంలో ఉన్నారని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా సాహితి పరిమళాలు వెదజల్లుతున్న శ్రీశ్రీ కళావేదిక జాతీయ అభినందించారు. కళావేదిక అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచ సాహితి కార్యక్రమాన్ని నిర్వహించిన జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ రమావతి,తెలంగాణ అధ్యక్షురాలు కట్ల బాగ్యలక్ష్మిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి కొక్కొండ జగదీశ్వరి,వెంకటేశ్వర్లు,ఐక్యవేదిక కోకన్వీనర్ పెట్లోజు సోమేశ్వరాచారి, యువజన విభాగం అధ్యక్షుడు చిలుమోజు సాయికిరణ్, కవులు జోగు సుదర్శన్, అంకాల సోమయ్య,మ్యాజిక్ ఆనంద్, వుప్పుల కిరణ్‌కుమార్, మసురం రాజేంద్రప్రసాద్,అంబాల శివనాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కవులకు కళాకారులను ఘనంగా సన్మానించారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం : సర్పంచ్

నవతెలంగాణ-లింగాలఘనపురం

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని గ్రామ సర్పంచ్ సాధం విజయ మనోహర్ అన్నారు. గ్రామ యువకులకు షటిల్ బ్యాట్స్ ఆదివారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ యువకులు సర్పంచ్‌కి కృతజ్ఞతలు తెలిపారు, యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహాన్ని అందిస్తున్న సర్పంచ్ ని పలువురు అభినందించారు.

రైతులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చెన్నారావుపేట

గత సంవత్సరం అకాల వర్షం పట్ల పంటలు నష్టపోయిన రైతులకు సోమవారం మండల కేంద్రంలోని చెన్నారావుపేట క్లస్టంలో ఉదయం 10 గంటలకు ఉప్పరపల్లి క్లస్టర్‌లో 11 గంటలకు రైతన్నలకు స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా నష్టపరిహారం చెక్కులను అందజేస్తారని, పంటలు నష్టపోయిన రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఒక ప్రకటనలో తెలిపారు.

కాన్స్టిట్యూషనల్ బైక్ ర్యాలీ విజయవంతం

జిల్లా డిపార్ట్మెంట్ ఫోరం కన్వీనర్ హరికుమార్



నవతెలంగాణ-వరంగల్

కాన్స్టిట్యూషనల్ బైక్ ర్యాలీ, పాదయాత్ర విజయవంతం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా డిపార్ట్మెంట్ ఫోరం కన్వీనర్ హరికుమార్ దొడ్డిపాటి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ సీపీఎస్ ఈయూ ఆదేశం మేరకు నూతన పెన్షన్ విధానాన్ని పారదోలి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడానికి చేపట్టిన కాన్స్టిట్యూషనల్ బైక్ ర్యాలీ, పాదయాత్రలో పాల్గొన్న మున్సిపల్ జేఏసీ నాయకులు, టిఎంఈడబ్ల్యూఏ నాయకులు, సిబ్బందికి ఉద్యోగ వర్గాలకు ధన్యవాదాలు తెలిపారు. సీపీఎస్ అమలు వల్ల భవిష్యత్తులో సాధారణ పెన్షన్ పొందే సగటు పౌరుడు సాధించే కనీస పెన్షన్ పొందలేరని, సుదీర్ఘ కాలం సేవలు అందించిన ఉద్యోగి పదవి విరమణ అనంతరం దుర్భర జీవితం గడపాల్సి వస్తున్నదని ఇట్టి పరిస్థితి అంతానికి.న్యాయ బద్ధ డిమాండ్ ఐన ఓపిఎస్‌ను కోరుతున్నామని ఆయన తెలిపారు.జిల్లాల వ్యాప్తంగా మున్సిపల్ సిబ్బందిదే సింహభాగ స్వామ్యమని, ఇదే క్రమంలో మున్సిపల్ సిపిఎస్ ఉద్యోగ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని సత్తా చాటాడం మన ఐక్యతకు నిదర్శనం అని, కార్యక్రమ విజయవంతనికి తమ వంతు సంఘీభావం తెలియజేసిన మునిసిపల్ జేఏసీటీఎం ఈడబ్ల్యుఏ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో జేఏసీ నాయకులు గౌరి శంకర్, ధర్మరాజు, రాజారాపు భాస్కర్,బోట్ల రమేష్,రావుల ఆనంద్, బషీర్, సోహెల్,చీకటి గిరి, ప్రకాష్, సురేష్, సుష్మిత, మహేశ్వరి, రెడ్డిరజిత,చందన, రజినీ, హేమలత, సురేష్, నవనీత్,రాజమౌళి,మహేష్, భరత్, మల్లికార్జున్,ప్రకాష్, శ్రీకాంత్, సురేందర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఇన్చార్జిగా గజ్జి యాకయ్య

నవతెలంగాణ-గూడూరు

టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో విస్తత ప్రచారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అందులో భాగంగా గూడూరు మండల సోషల్ మీడియా బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జిగా బొద్దుగొండ గ్రామానికి చెందిన గజ్జి యాకయ్యను నియమించారు ఆదివారం మహబూబాబాద్ నియోజకవర్గం సోషల్ మీడియా సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ వై సతీష్ రెడ్డి అధ్వర్యంలో జరిగిన సమావేశములో గూడూరు మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ గజ్జి యాకయ్య కు ట్యాబ్ ను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ ట్యాబ్‌నీ మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసిం, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, గూడూరు మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, గూడూరు మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాషిపాక నవీన్ కుమార్, సోషల్ మీడియా సభ్యులు బానోత్ విజయ్, ఆలకుంట వెంకటేష్,మందుల ప్రవీణ్, రాజారాం, గుగులోత్ మంగీలాల్, దార రఘు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సు



నవతెలంగాణ-పర్వతగిరి

ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు మీటర్ ద్వారా విద్యుత్ వాడినచో నెలకు 101 యూనిట్స్ వరకు ఉచితంగా విద్యుత్ గవర్నమెంట్ ఇవ్వడం జరుగుతుందని పర్వతగిరి ఏడి ఈ.చంద్రమౌళి తెలిపారు. మండల కేంద్రంలోని దేవిలాల్ తండాలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగారులు మీటరు ద్వారా కాకుండా కొక్కాలు వేసుకొని నేరుగా మీటర్ లేకుండా వాడినచో, గవర్నమెంట్ నుండి వచ్చే 101 యూనిట్ల మేరకు సబ్సిడీలు రావడం లేదని, తరచుగా విద్యుత్ చర్య కేసులలో చిక్కుకుంటున్నారన్నారు. రెండుసార్లు దొరికినచో నాన్ బెయిల్ కేసులు కూడా అవుతున్నాయి. విద్యుత్ లైన్లకు కొక్కాలు వేసి విద్యుత్ వాడడం వల్ల ప్రమాదాలు కూడా సంభవించును.తద్వారా గవర్నమెంట్ ఇచ్చే 101 యూనిట్స్ సబ్సిడీని ఉపయోగించుకొని అధికారికంగా విద్యుత్‌ను మీటర్ బిగించుకొని వాడుకోగలరని తెలిపారు.తద్వారా మీకు నిరంతర సేవలు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ కల్పించబడుతుందన్నారు. విజిలెన్స్ దాడులు జరిగినప్పుడు మీరు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం కూడా లేదని కూడా చెప్పారు. ఇప్పటికైనా మీటర్ లేని వారు వెంటనే కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ఇంటి పన్ను పత్రాలను జతపరిచి మీ దగ్గరలోని మీసేవ కేంద్రాలలో రూ. 1080/- రుసుము చెల్లించినచో మీటర్ బిగించబడుననీ తెలిపారు. లేనిచో శాఖా పరంగా తగు చర్యలు తీసుకోబడునని తెలిపారు. కావున అందరూ మీటర్ ద్వారా విద్యుత్ వాడి సంస్థ అభివృద్ధికి తోడ్పడండని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.డి చంద్రమౌళి, లైన్ మెన్ హరియాన్, జూనియర్ లైన్ మెన్ ఇస్లావత్ భిక్యా, బానోత్ రమేష్, గుగులోతు రాం సింగ్, గుగులోతు చంద్రు ఈ అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

బెంచీలు వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రయాణీకుల సౌకర్యార్థం అంబేద్కర్ యూత్ సభ్యుల కోరిక మేరకు అక్కల అన సూర్య జ్ఞాపకార్థం ఆమె కుమారుడు అక్కల రాజు ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా రెండు బెంచీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గటిక సుష్మామహేష్,ఉప సర్పంచ్ దేవేందర్,అంబేద్కర్ యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అరిపిరాల గ్రామానికి చెందిన కోట నాగేశ్వర్ 64 అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ పక్షవాతంతో బాధపడుతూ బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది. బంధువులు 108లో ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా పరిస్థితి నిలకడగా ఉంది.

మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ అక్బర్ పాషా

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని తానేదర్ పల్లి గ్రామానికి చెందిన అక్బర్ పాషను నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కేంద్రంలో అక్బర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు స్పందించి బూతు స్థాయిలో భారతీయ జనతా పార్టీని బలోపేతం చేస్తానన్నారు. నా బాధ్యతకు సహకరించిన మైనార్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు అఫ్జల్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భాస్కల ఆరోగ్యం, మండల ఎస్టిమోర్చ నాయకులు అంగడి వెంకటేష్, రాచర్ల సాంబరాజులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఉషా దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన చిట్యాల మంజు మధు దంపతుల కుమార్తె రాగవర్షిత, కుమారుడు నిహాల్‌లకు నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీను, దర్దేపల్లి సర్పంచ్ ఇమ్మడి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

కులవృత్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటూ కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం హైదరాబాదులో గల మంత్రి ఎర్రబెల్లి నివాసంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి రజక వృత్తిదారులతో మాట్లాడుతూ కుల వృత్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని, సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. రజక వృత్తిదారులకు నెలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మోడ్రన్ గోపి అన్ని జిల్లాలో నిర్మిస్తున్నామని తెలిపారు. మరిన్ని సంక్షేపథకాలు రజకులకు ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి రాజు నరేష్, పైళ్ళ ఆశయ్య , మాట్లాడుతూ రజక వత్తిదారుల మూడవ రాష్ట్ర మహాసభ వీర నారి చాకలి ఐలమ్మ పోరాడిన గడ్డయిన జనగామలో నిర్వహిస్తున్నామని, ఈ సభల్లో అనేక తీర్మానాలు రజకుల సంక్షేమం కోసం చేయబోతున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలోజనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి జ్యోతి ఉపేందర్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ భూమా రంగయ్య, లొంక ఐలయ్య, లోంక మల్లేష్, రెడ్డిరాజుల రమేష్.డా.లొంక మల్లేష్, రెడ్డిరాజుల కొండయ్య, లోంక కొమురయ్య, రెడ్డిరాజుల రాజయ్యలు పాల్గొన్నారు.

కుటుంబాలను కలిపే అద్భుత చిత్రం 'బలగం'

సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనరసింహారెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను నిలబెడుతూ, వీడిపోయిన కుటుంబాలను కలిపే అద్భుత చిత్రం 'బలగం' అని బొమ్మకల్ సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం సర్పంచ్ సహకారంతోగ్రామంలో 'బలగం' సినిమాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మనుషులమధ్య చెదిరిపోతున్న అనుబంధాలు, ఆప్యాయతలను తెలుపుతూ మనుషుల విలువలను గుర్తుచేసే సినిమా 'బలగం' అని కొనియాడారు. వీడిపోయిన బంధాలను సైతం మరల కలుపుతూ కుటుంబ సభ్యులను ఏకతాటిపైకి ఈ సినిమా ద్వారా తీసుకురావడం హర్షించదగ్గ విషయం అన్నారు. గ్రామాల్లో సుదీర్ఘకాలంగా విడిపోయిన బంధాలను బలపరుస్తున్న 'బలగం' సినిమాను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఇకనైనా ప్రతి కుటుంబం కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. సినిమా చూస్తూ ప్రతి ఒక్కరూ కన్నీటి పర్యంతమయ్యారు. సినిమాను వీక్షించిన వారిలో సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, పసులేటి వెంకట్రామయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డెబోయిన గంగాధర్, ఉపసర్పంచ్ ఐలయ్య, గిరగాని రవి, పొడిశెట్టి సైదులు, సమ్మయ్య, రాంమూర్తి, నగేష్, గ్రామస్తులు ఉన్నారు.

గీతాంజలీ డీజీ హైస్కూల్‌లో నవోదయ మాక్ పరీక్షలు

నవతెలంగాణ-నర్సంపేట

గీతాంజలీ డీజీ హైస్కూల్‌లో నవోదయ మాక్ పరీక్షలకు విద్యార్థులు హాజరై ప్రతిభనుచాటారు. ఆదివారం పట్టణంలోని వరంగల్ రోడ్డులోని డీజీ స్కూల్‌లో నిర్వహించిన మాక్ పరీక్షలకు జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 350 మంది విద్యార్థులు హాజరైయ్యారు. ఈ పరీక్షల్లో అత్యధి మార్కులతో ప్రతిభను చాటిన పలువురి విద్యార్థులకు పాఠశాల చైర్మన్ వేములపెల్లి సుబ్బారావు మెమోంటో బహుమతులను అందజేశారు. నవోదయ ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడంతో పాటు భయం వీడేందుకు ఈ మాక్ పరీక్షలు దోహదపడుతాయని సుబ్బారావు అన్నారు. పరీక్షల్లో ప్రతిభను చాటిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్, ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కాసం చంద్రారెడ్డి, జిల్లా ప్రెస్, మీడియా కన్వీనర్ మచ్చిక వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట మండల జోన్ కోశాధికారి పెండ్యాల సురేష్, సంగెం విధాత స్కూల్ కరస్పాండెంట్ సింగారపు లక్మణ్ తదితరులు పాల్గొన్నారు.





అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలి

ములుగు అగ్నిమాపక అధికారి అధికారి అబ్దుల్ రహీం

నవతెలంగాణ - ములుగు

అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్ఎస్ హాస్పిటల్ లో ఆసుపత్రులలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ములుగు అగ్నిమాపకాధికారి ఎండి అబ్దుల్ రహీం వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందులో ఉన్న ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు గురి కాకుండా ఆ ప్రమాదం నుండి ఎలా తప్పించుకోవాలో తెలియజేస్తూ ఫస్ట్ ఎయిడ్ ఎలా చేయాలో అలాంటి వాటి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు అగ్నిమాపక అధికారి ఎండి అబ్దుల్ రహీం, మహేశ్వర్, రమేష్, ప్రభు, మహేందర్ రెడ్డి, సురేందర్,డాక్టర్ రవీందర్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఐదువేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో పది రోజుల క్రితం అనారోగ్యంతో చెందిన జిమ్మిడి సందీప్ కుటుంబానికి డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆదివారం లక్ష్మీపురం గ్రామానికి చేరుకున్న డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ కార్యకర్తలతో కాసేపు చర్చించారు. అనంతరం ఇటీవల గాయపడి మృతి చెందిన జిమ్మిడి సందీప్ కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం కుటుంబ ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్ పూర్ మండలం ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన రాళ్ళబండి హరీష్కు హైదరాబాదులోని మెడికవర్ హాస్పిటల్ లో హర్ట్ సర్జరీ కొరకు ,హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మెరుగైన వైద్యం అందించారు. ఆదివారం రాళ్లబండి హరీష్ డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు, ఉపసర్పంచ్ గాడిపెల్లి సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

నవతెలంగాణ - శాయంపేట

మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు నిలుస్తుందని పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం అన్నారు. మండల కేంద్రంలోని మజీనా మసీదులో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం మైనార్టీ సెల్ మాజీ మండలాధ్యక్షులు బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రాజమహమ్మద్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు నియమ నిష్టాలతో ఉపవాసాలు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గాజే రాజేందర్, ముస్లిం సోదరులు ఎండి అబ్దుల్లా, అంకుషావలి, సర్వర్, నసిరుద్దీన్, కరీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని మతాలను గౌరవించే ఏకైక పార్టీ బీఆర్ఎస్

మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం కేసీఆర్
అన్ని వర్గాల మనోబావాలకు లభిస్తున్న గౌరవం
ప్రతి పండుగకు ప్రభుత్వ కానుకలు అందిస్తున్నం
దావతే ఇఫ్తార్‌లో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మహాదేవపూర్



అన్ని మతాలను గౌరవించే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీనేనని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. 7 రంజాన్ మాసం పురస్కరించుకుని ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లింలకు ప్రభుత్వం ప్రతి ఏటా అందించి దావతే ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బాగంగా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆదివారం మజీద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాలొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున, ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీలను పట్టించుకోలేదని, కేవలం ఓటు బ్యాంకుగానే చూశారని ఆయన విమర్శించారు. కానీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ నాయకత్వంలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలను నెలకొల్పి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తున్నారని వివరించారు. హిందు ముస్లిం క్రిస్టయన్‌ల మనోభావాలను గౌరవిస్తూ ఏటా వారివారి పండుగలను అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పండుగకు ప్రభుత్వ కానుకలను అందిస్తోందని గుర్తు చేశారు. రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైన మాసమని, నెల రోజుల పాటు కఠోర ఉపవాస దీక్ష చేస్తారని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ముస్లిం సోదరులు, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి బాయ్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులుచ కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ శ్రీపతి బాపు, యూత్ అధ్యక్షులు అలిమ్ ఖాన్,. ముస్లిం మత పెద్దలు బీఆర్ఎస్ ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుదాం

టైమ్స్ పత్రిక ఎడిటర్, పూర్వపు పిడిఎస్యు విద్యార్థి నాయకుడు జనార్దన్

నవతెలంగాణ- ములుగు



సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడుదాం అని సూర్యాపేట టైమ్స్ పత్రిక ఎడిటర్, పూర్వపు పిడిఎస్యు విద్యార్థి నాయకుడు జనార్దన్ పిలుపునిచ్చారు. పూర్వ పిడిఎస్యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పూర్వ పిడిఎస్యు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ములుగు జిల్లా కేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో పూర్వ పిడిఎస్యు నాయకులు ముంజల బిక్షపతి గౌడ్, గుండెబోయిన శ్రీహరి గౌడ్, రాజేందర్ ల సభా అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సూర్యపేట టైమ్స్ పత్రిక ఎడిటర్, పూర్వ పిడిఎస్యు విద్యార్థి నాయకులు జనార్దన్ హాజరై మాట్లాడారు. పాలకవర్గ విధానాలకు వ్యతిరేకంగా దేశంలో రోజు రోజుకు పెరుగుతున్న హిందూ మతోన్మా దానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఉద్యమాల పోరాట గడ్డ ములుగులో ఎంతోమంది అమరవీరులైనారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం ఉద్యమాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. భూపాలపల్లి ములుగు సబ్ రిజిస్టర్ అధికారి తస్లీమా మమ్మద్ మాట్లాడుతూ జార్జి రెడ్డి ఆశయాలకు అనుకూలంగా శాస్త్రీయ విద్యా విధానం కోసం ఉద్యమించవలసిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రభుత్వ వైద్యాధికారి పూర్వ పిడిఎస్యు విద్యార్థి నాయకులు పి రవీందర్ మాట్లాడుతూ దేశంలో విప్లవ విద్యార్థి ఉద్యమ లకు దిక్సూచిగా జార్జిరెడ్డి నిలిచాడని అన్నారు. సభ ప్రారంభమందు జార్జి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎల్ వీరన్న, జంపాల విద్యాసాగర్, పిన్నింటి మధు, గూడూరు మైపాల్, అల్లం ఓదెలు, గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్, గుండెబోయిన రవి గౌడ్, ధర కొండ శంకర్, లక్ష్మణ్, శానబోయిన అశోక్, కనకం దేవదాసు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, కళాకారుడు బికే పాల్ చల్లగురువుల భాస్కర్, కొట్టే రాజారెడ్డి, సుంచు రవి, జంగిలి రఘు తదితరులు అల్గొన్నారు.

కాజీపేట నూతన సీఐగా సార్ల రాజు

నవతెలంగాణ కాజీపేట



నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల సిఐల బదిలీలల కాజీపేట సీఐ బదిలీ అవ్వగా. సిపి ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు సీఐ బదిలీలలో విఆర్ లో పనిచేస్తున్న సార్ల రాజు ను కాజీపేట సీఐగా బదిలీ చేయగా,ఆయన ఆదివారం సిఐ గా పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సిబ్బంది నూతన సీఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

చెల్పూర్ లో వాహనాల తనిఖీ

నవతెలంగాణ- గణపురం



మండలంలోని చెల్పూర్ ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి ఎస్ఐ అభినవ్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో క్షుణ్ణంగా పరీక్షించారు. వాహనదారులకు లైసెన్సులు తప్పకుండా ఉండాలన్నారు. బండి కాగితాలు. హెల్మెట్ తప్పనిసరి అని సూచించారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-కాజీపేట



డివిజన్ల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన కరుణాకర్ అన్నారు.డివిజన్ పరిధిలో 30 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రహదారులతోనే డివిజన్ అభివృద్ధి చెందుతాయని భావించి ప్రభుత్వం మారుమూల డివిజన్లకు సైతం సీసీ రోడ్లు మంజూరు చేస్తున్నారని. 2 కోట్లతో డివిజన్లోని రోడ్డు నిర్మాణానికి మంజురు అయాయ్యనారు. రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నయని, పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బోల్లికొండ వినోద్ కుమార్, మడికొండ పట్టణ శాఖ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్, సోషల్ మీడియా కన్వీనర్ నర్మెట బిక్షపతి గాండ్ల, ఉపాధ్యక్షులు కొలిపాక కుమార్ బాబు, వల్లెపు కుమార్ రాజ్, అబ్బ సాయిలు తదితరులు పాల్గొన్నారు..



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ - నడికూడ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూర్ శాంతినికేతన్ విద్యాలయం 1995-96 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళన కార్యక్రమం హనుమకొండ (నయీమ్ నగర్) లోని ఎంఎల్ గ్రాండ్ హెూటల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఈ బ్యాచ్ కి చెందిన దారినేని నర్సింగరావు గత కరోనా వైరస్ నేపథ్యంలో మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులు తమ తమ గురువులను శాలువా పూలమాలలతో సన్మానించి గురువుల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. వివిధ ప్రాంతాలలో ఉద్యోగరీత్యా ఉంటూ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి విచ్చేసి తమ చదువుకున్న సమయంలోని జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, ప్రస్తుత వారి జీవన విధానం గురించి ఒకరినొకరు తెలుసుకుంటూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.